


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

గురువారం 19-03-2026 పేజీలు: 8













# గంజాయి కేసులో పోలీసులు..





- నిందితులతో కలసి గంజాయి విక్రయించేందుకు ప్రయత్నాలు
- కేసులో ఇరుక్కున్న ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక మాజీ కానిస్టేబుల్
- అత్యాశకు పోయి కటకటాల పాలైన పోలీసులు
- వీరితోపాటు మరో ఇద్దరు అరెస్టు
- ఎనిమిది కిలోల గంజాయి,ఐదు సెల్ ఫోన్లు, ఒక కారు స్వాధీనం
- టాస్క్ ఫోర్స్ దూకుడుతో పట్టుబడిన నిందితులు
- సీపీ టీమ్ టాస్కోర్స్ పై ప్రశంసలు

భీమిలీ :మార్చి 18 మేజర్ న్యూస్

విధి నిర్వహణలో ఆలక్ష్యం వహిస్తూ, అడ్డదారిలో అడ్డుగోలుగా సంపాదించాలన్న అత్యాశకు పోయి, కొందరు పోలీస్ కానిస్టేబుళ్లు కటకటాల పాలయ్యారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల దూకుడుతో ఈ కానిస్టేబుళ్ల బాగోతం బయటపడింది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులను చూసి ఒక వ్యక్తి తన ఒక దగ్గర ఉన్న గంజాయి బ్యాగ్ ను అక్కడ వదిలి పరారయ్యాడు.ఆ బ్యాగ్ లో ఉంది గంజాయిని తెలుసుకున్న పోలీసులు దానిని స్థానిక పోలీస్ స్టేషన్ కి అప్పజెప్పకుండా, పాత నేరస్థులతో చేతులు కలిపి దానిని విక్రయించి సొమ్ము చేసుకుందామని అత్యాశపడ్డారు.ఆ అత్యాశే వారి కొంపముంచింది.ఇందులో ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక మాజీ కానిస్టేబుల్, ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ఇద్దరు నిందితులు ఒకచోట కలుసుకొని ఆ గంజాయిని విక్రయించే విషయమై చర్చిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ను చూసిన ఆ ఐదుగురు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించారు. అప్పటికే వారిని చుట్టుముట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భీమిలి మండలం, దాకమర్రి గ్రామం, ఫార్ఛ్యూన్ లేఅవుట్,ఎన్. హెచ్.26 సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వేపాడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న భీంపల్లి రాంబాబు తన విధులలో భాగంగా విజయనగరం జిల్లా, ఎస్ కోట పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి రిలీవర్ గా కొత్తవలస కానిస్టేబుల్ గా ఇటికర్లపల్లి సతీష్ పనిచేస్తున్నాడు. ఈనెల 14న ఉదయం సుమారు ఐదున్నర గంటల సమయంలో కానిస్టేబుల్ సతీష్ విధులు నిర్వహిస్తున్నప్పుడు ఒక గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి అక్కడ ఉన్న కానిస్టేబుల్ సతీష్ ని చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నించాడు. సతీష్ అతనినివెంబడించగా ఆ వ్యక్తి తన దగ్గర ఉన్న బ్యాగును వెనక్కి విసిరి పారిపోయాడు.సతీష్ ఆ బ్యాగ్ ని తెరిచి చూడగా అందులో గోధుమ రంగు ప్యాకెట్లు కనిపించాయి.తెరచి చూడగా గంజాయి ఉన్నట్లు తెలిసింది. ఆ బ్యాగ్ ను చెక్ పోస్ట్ వద్ద ఉన్న చెట్టు కింద దాచి ఉంచాడు.ఈ విషయాన్ని మరొక కానిస్టేబుల్ రాంబాబుకు తెలియచేయగా రాంబాబు తనకు ఇదివరకు జైల్లో పరిచయం అయినా ఈతలపాక శివప్రసాద్ ద్వారా ఈ గంజాయిని విక్రయిస్తే భారీ ఎత్తున డబ్బు సంపాదించవచ్చని తెలియజేశాడు.దీనికి ఇద్దరు ఒక అంగీకరించి, ఒక ఏక అభిప్రాయానికి వచ్చారు.కాంద్రపు గోపి, పీట్ల శివకృష్ణను కారులో తీసుకొని దాకమర్రి ఫార్ఛ్యూన్ హిల్స్ లేఔట్ వద్ద మిగతావారు కలుద్దామని చర్చించుకున్నారు.అనంతరం వారి పథకం



ప్రకారం ఐదుగురు సంఘటన స్థలంలో చేరి,గంజాయిని విక్రయించే విషయమై చర్చించుకుంటూ ఉండగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు వచ్చిన విశ్వసనీయ మేరకు భీమిలి పోలీసుల సిబ్బంది సహకారంతో పార్టీ హిల్స్ దాకుమర్రి గ్రామానికి వెళ్లి ఆకస్మిక సోదాలు చేపట్టారు. పోలీసుల కనిపించగానే అక్కడ ఉన్న ఐదుగురు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేశారు.అప్పటికే పోలీసులు వారిని చుట్టు ముట్టారు.ఒక ఐదుగురు ప్రయత్నం విఫలమైంది. పోలీసులు ఆ అయిదుగురిని అరెస్టు చేశారు.వారి నుంచి ఎనిమిది కేజీల గంజాయి, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన ఆ ఐదుగురిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించనున్నారు.

## నిందితులు వీరే..

విశాఖ టాస్కర్స్ పోలీసులు, భీమిలి పోలీసులు ఆకస్మిక దాడులు చేసి ఐదుగురుని అరెస్టు చేయడం జరిగింది.

వీరిలో విజయనగరం జిల్లా ,ఎస్ కోట, కాపు వీధి ప్రాంతానికి చెందిన వేపాడ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ భీమపల్లి రాంబాబు, విజయనగరం జిల్లా ఎస్ కోట మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన మాజీ కానిస్టేబుల్ ఈతలపాక శివప్రసాద్, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, వీరభద్రపురం గ్రామానికి చెందిన కొత్తవలస పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఇటికర్లపల్లి సతీష్, విజయనగరం జిల్లా, ఎస్ కోట, పుణ్యగిరి రోడ్డు, బర్మా కాలనీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కాంద్రపు గోపి, శ్రీకాకుళం జిల్లా, హిరమండలం, పదలి, దిగువ వీధికి చెందిన ప్రైవేట్ సంస్థ ఉద్యోగి పీట్ల శివకృష్ణ ఉన్నారు.వీరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు, భీమిలి పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి వీరిని అదుపులోకి తీసుకున్నారు.

## నిందితులపై ఇదివరకే పలు కేసులు నమోదు..

గంజాయి కేసుల అరెస్టు అయిన నిందితులపై ఇదివరకే పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నాయి.ఇందులో భీమపల్లి రాంబాబు ఒక దొంగతనం కేసు, గంజాయి కేసు, కిడ్నాప్ కేసు లలో నిందితుడిగా ఉన్నాడు. ఇతనిపై ఎస్ కోట పోలీస్ స్టేషన్, ఎల్కోట పోలీస్ స్టేషన్, పీఎం పాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.అలాగే ఈతలపాక శివప్రసాద్ పై మూడు రోబరీ కేసులు ఉన్నాయి.ఇందులో రెండు గోపాలపట్నం పోలీస్ స్టేషన్, మరొకటి శ్రీకాకుళం సార్వకోట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ ఉన్నాయి.అలాగే పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఎన్ డి పి ఎస్ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మహిళా వేధింపు కేసు ఇలా పలు కేసులు అతనిపై నమోదయ ఉన్నాయి. ఇక కాంద్రపు గోపి పై పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఒక చీటింగ్ కేసు నమోదయ ఉంది.

## నేరస్తులకు చుక్కలు చూపిస్తున్న టాస్క్ ఫోర్స్..

నేరస్తులకు విశాఖ టాస్క్ ఫోర్స్ చుక్కలు చూపిస్తుంది. అన్న ప్రాంతాలలో పక్కా నిఘా పెట్టి, విశ్వసనీయ సమాచారం మేరకు, ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్న పరుగులు పెట్టిస్తుంది. అనుమానితులపై అలాగే పాత నేరస్తుల పై ఇప్పటికే టాస్కోర్స్ పోలీసులు నిఘా ఉంచారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో విధి నిర్వహణలో వరుసగా దాడులు చేస్తూ నిందితులను కటకటాల వెనక్కి పంపిస్తున్నారు.

దీంతో పాత నేరస్తులు, రౌడీషీటర్లు, సంఘవిద్రోహక శక్తులు టాస్క్ ఫోర్స్ అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.






నేటి దినపత్రిక

# సూర్య

19 వ వసంతంలోకి ...

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 19-03-2026 పేజీలు: 25


## దివ్యాంగ శక్తి పథకం ఘన ప్రారంభం



**విశాఖసిటీ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'దివ్యాంగ శక్తి' పథకం మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు జెండా ఊపి ఉచిత బస్సులను ప్రారంభించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ఇప్పటికే అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం తర్వాత, ఇప్పుడు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు సిటీ, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించగా, ఇంటర్ స్టేట్ సర్వీసుల్లో 50 శాతం రాయితీ ఇవ్వనున్నారు. సదరం సర్టిఫికెట్ ఆధారంగా బస్సు పాసులు జారీ చేసి ప్రయోజనం అందించనున్నారు. ఇప్పటి వరకు దివ్యాంగులకు పరిమిత రాయితీలు మాత్రమే ఉండగా, ఈ పథకం ద్వారా పూర్తి స్థాయిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం కీలక నిర్ణయంగా మారింది. ముఖ్యంగా ఉపాధి, విద్య, వైద్య అవసరాల కోసం తరచూ ప్రయాణించే దివ్యాంగులకు ఇది పెద్ద ఊరటనిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థను సామాజిక భద్రతా సాధనంగా ఉపయోగించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఈ పథకం అమలులోకి వచ్చింది. స్త్రీ శక్తి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, అదే మోడల్‌ను దివ్యాంగులకు విస్తరించడం ప్రభుత్వ సంక్షేమ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తోంది. అదే సమయంలో, భారీ సంఖ్యలో ఉచిత ప్రయాణాల వల్ల ఆర్టీసీపై ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల దిశగా ఇది ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. మొత్తానికి, దివ్యాంగుల స్వయం సమర్థత, స్వేచ్ఛాయుత ప్రయాణం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యంగా నిలుస్తోంది.

## మత సామరస్యానికి ఇఫ్తార్ విందు వేదిక



**విశాఖసిటీ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** రంజాన్ మాసం సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఎ చిల్డ్రన్ ఏరియాలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు విడుదల చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనారిటీల పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వక్ఫ్, మసీదులకు సంబంధించిన బకాయిలు విడుదల చేయడం దీనికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత పెద్దలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆత్మీయ సత్కారం



**అక్కయ్యపాలెం, మార్చి 18, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లుకు "ఆత్మీయ సత్కారం" జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్లును సత్కరిం చటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, కరణం ధర్మశ్రీ, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి,మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరా మయ్, తైనాల విజయకుమార్, మాజీ మేయర్ హరి వెంకటకుమారి, నియోజకవర్గ పరిశీలకులు,రాష్ట్ర నాయ కులు,మాజీ కార్పొరేటర్లు, పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగాల పేరిట భారీ మోసం..

- **సైబర్ నేరాల ఉచ్చు లో యువత**
- **ప్రధాన ఏజెంట్ బొంగు మురళి అరెస్ట్**
- **కంబోడియా, మయన్మార్‌కు యువత అక్రమ రవాణా.!**
- **ఒక్కొక్కరితో రూ.2 లక్షల వసూలు**
- **డేటా ఎంట్రీ జాబ్ అంటూ మభ్యపెట్టిన ముఠా**

**మధురవాడ, మార్చి 18, మేజర్‌న్యూస్:** విదేశాల్లో అధిక జీతాలతో ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి నిరుద్యోగ యువతను సైబర్ నేరాలకు బలవంతం చేస్తున్న ముఠాపై విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు చర్యలు కఠినతరం చేశారు. ఈ క్రమంలో నగరానికి చెందిన ప్రధాన ఏజెంట్ బొంగు మురళిని పోలీసులు మరో కేసులో అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం, కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాల్లో ఉన్న చైనా ఆధారిత స్కామ్ కంపెనీలకు యువతను పంపిస్తూ మోసాలకు పాల్పడుతున్న నెట్‌వర్క్‌ను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. ఈ కేసులో ప్రధాన పాత్రధారి అయిన మురళిని ముందే అరెస్ట్ చేయగా, తాజాగా మరో బాధితుడి ఫిర్యాదు మేరకు కొత్త కేసు నమోదు చేసి పీటీ వారెంట్ ద్వారా అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని టూ టౌన్ పరిధి ప్రసాద్ గార్డెన్స్‌కు చెందిన మురళి "కనకదుర్గ ఇన్స్టిట్యూట్" పేరిట కార్యాలయం నిర్వహిస్తూ, విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను ఆకర్షించేవాడు. ఒక్కో వ్యక్తి నుంచి సుమారు రూ.2 లక్షల వరకు వసూలు చేసి వారిని కంబోడియాకు పంపించేవాడు. అక్కడికి వెళ్లిన తర్వాత బాధితులను సైబర్ మోసాలకు పాల్పడే కంపెనీలకు అప్పగించి, తీవ్ర ఒత్తిళ్లు, ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. మురళి ముంబైకి చెందిన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా విమాన టికెట్లు తీసి, అభ్యర్థులకు డాలర్ల రూపంలో నగదు అందజేసి, విదేశీ ఏజెంట్లకు అప్పగించేవాడని పోలీసులు తెలిపారు. కంబోడియాలోని ఏజెంట్లు ఈ యువతను స్కామ్ కంపెనీలకు డబ్బుకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిపై ఇప్పటివరకు 9 కేసులు నమోదు కాగా, వాటిలో 4 మోసం కేసులు ఉన్నాయి. అతనిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడంతో పాటు పీడీ యాక్ట్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అతడిని రిమాండ్‌కు తరలించారు. ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులు విదేశీ ఏజెంట్లపై చర్యలు తీసుకోవడంతో మోసగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని, విదేశాల్లో ఉన్న భారతీయుల ద్వారా యువతను ఆకర్షించి సైబర్ మోసాలకు పాల్పడేలా చేస్తున్నారని అధికారులు వెల్లడించారు. పోలీసులు హెచ్చరిస్తూ, విదేశాల్లో భారీ జీతాలతో ఉద్యోగాలు అంటూ వచ్చే ఆఫర్లను నమ్మవద్దని, ముఖ్యంగా మయన్మార్, కంబోడియా, లాఓస్ వంటి దేశాలకు అనుమానాస్పదంగా వెళ్లవద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## ట్రాన్స్‌పాండర్స్‌తో ప్రాణాలు కాపాడిన కోస్ట్ గార్డ్



**విశాఖసిటీ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** డీప్ సీలో ఇంజన్ ఫెయిల్యూర్‌తో ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారులను ట్రాన్స్‌పాండర్ సాంకేతికత ఆధారంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ సురక్షితంగా రక్షించింది. ఎంపెడా డీప్ సీ ఫిషింగ్ ప్రాజెక్ట్‌లో భాగంగా విశాఖపట్నంకు చెందిన బడే రాజు యొక్క మెఖనైజ్డ్ బోటు (ఎం.ఎం-108) మార్చి 5న ఫిషింగ్ హార్బర్ నుంచి సముద్రంలోకి వెళ్లింది. మార్చి 12న బోటు ఇంజన్ పనిచేయకపోవడంతో అది తేలుతూ సుమారు 300 కి.మీ లోపలికి చేరింది. బోటులో శ్రీలంకకు చెందిన నలుగురు, విశాఖకు చెందిన ఇద్దరు ఉన్నారు. బోటు యజమాని ఫిర్యాదు మేరకు ఎంపెడా, మత్స్యశాఖ, జిల్లా కలెక్టర్ కార్యాలయం కలిసి కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందించాయి. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద అమర్చిన ట్రాన్స్‌పాండర్ పరికరం ద్వారా బోటు ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించారు. ఈ సమాచారంతో కోస్ట్ గార్డ్ బృందం వేగంగా స్పందించి బోటు మరియు సిబ్బందిని రక్షించింది. మార్చి 18 తెల్లవారుజామున 4 గంటలకు వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చింది. బోటు యజమాని బి. రాజు మాట్లాడుతూ, ట్రాన్స్‌పాండర్స్ వల్లే ఈ రక్షణ సాధ్యమైందని పేర్కొన్నారు. అన్ని బోటు యజమానులు ఈ పరికరాలను ఎప్పుడూ పనిచేసే స్థితిలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, కోస్ట్ గార్డ్, మత్స్యశాఖ, ఎంపెడాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అనకాపల్లి జిల్లా

## నూకాంబికా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి

**- 15 కోట్ల వ్యయంతో అద్భుతంగా నూతన ఆలయ నిర్మాణం - అనకాపల్లి వాసుల కోరిక మేరకు రాష్ట్ర పండుగగా నూకాంబికా అమ్మవారి జాతర - ప్రభుత్వం తరఫున నూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**





**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రవాసుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంభిక అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేశ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రభుత్వం తరఫున నూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు రూ.15 కోట్ల వ్యయంతో నూతన ఆలయ నిర్మాణ చేపట్టడం సంతోషంగా ఉంది. ఎంతో ఘనకీర్తి కలిగిన అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో పాటుగా.. నేడు తొలి అమావాస్య సందర్భంగా నిర్వహించే జాతరలో పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు నేడు అధికారికంగా జాతర నిర్వహించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలవాలి. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషికి అమ్మవారి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం తాకాశి వీధిలో గల చిన్న నూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎల్.సుధారాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీధర్, ఆలయ చైర్మన్ నాగ శ్రీను, రాష్ట్ర గృహ నిర్మాణ, గవర , అర్బన్ ఫైనాన్, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు,టీడీపీ సీనియర్ నేత దాడి రత్నాకర్, పెద్ద ఎత్తున భక్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం దివ్యాంగ శక్తి పథకం

**- డిసెంబరులో హామీ ఇచ్చి రెండు నెలల్లోనే ప్రారంభం హర్షణీయం దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ కూటమి ఘనత - త్వరలోనే దివ్యాంగుల స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు - అనకాపల్లిలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



అనకాపల్లి ప్రతినిధి, మార్చి 18, మేజర్ న్యూస్: దివ్యాంగులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లోనే కార్యరూపంలోకి తీసుకొచ్చి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం చాటుకుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం అనకాపల్లి ఆర్టీసీ డిపోలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేశ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగులతో బస్సు రిబ్బన్ కట్ చేయించారు. బస్సులో ప్రయాణించి.. ప్రయాణికులకు టికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎంతో అభిమానం. గతంలో దివ్యాంగులకు పెన్షన్ రూ.500 ఉంటే దాన్ని రూ.3000 చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదే. వైసీపీ ప్రభుత్వం సాధారణ పెన్షన్ మాదిరిగానే అమలు చేశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక ఏకంగా రూ.6000కు పెంచమన్నారు. మహిళలకు ఇస్తున్నట్లుగానే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని దివ్యాంగ దినోత్సవం రోజున ప్రతిపాదించగా రెండు నెలల్లోనే అమలు చేసి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. సహాయకులకు కూడా 50 శాతం రాయితీ కల్పించడం గొప్ప విషయమన్నారు.దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఉన్న అవకాశాలను మెరుగుపరచు కోవాలని సూచించారు. గతంలో ట్రై సైకిల్స్ అందించాం. ఇప్పుడు బ్యాటరీతో కూడిన ట్రై సైకిల్స్ అందిస్తున్నాం. గతంలో దివ్యాంగ కార్పొరేషన్ నుండి స్వయం ఉపాధి రుణాలు కల్పిస్తే.. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. వాటిని మళ్లీ బలోపేతం చేస్తాం. స్వయం ఉపాధి రుణాలు అందించి ఆర్థిక పురోగతికి తోడ్పాటు అందిస్తాం అన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నాం. సుమారు 64 లక్షల మందికి ఇంటి వద్దనే పెన్షన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు అమలు చేస్తున్నామన్నారు. రాష్టంలో అనేక సంక్షేమ పథకాలతో పాటుగా అభివృద్ధి చేస్తున్నాం. గత ఐదేళ్లు రోడ్లపై ప్రయాణమంటే భయపడే పరిస్థితి నుండి.. గుంతలు లేని రోడ్లను సాకారం చేసి చూపించమన్నారు. అనకాపల్లి జిల్లాను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చబోతున్నాం అన్నారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో అర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నామని. ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే.. కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు కోసం కేంద్రం నుండి వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అస్తిత్వాన్ని కాపాడుకున్నాం. అదే స్ఫూర్తితో అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా దివ్యాంగులు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ఐదు రకాల బస్సు సర్వీసులో ప్రయాణించవచ్చునని, దేశంలోనే ప్రప్రదంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ డిపో నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనంతరం కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకంపై లబ్దిదారులతో మాట్లాడిన కలెక్టర్.కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వి. ప్రవీణా, రాష్ట్రా గృహ నిర్మాణం, గవర, అర్బన్ ఫైనాన్స్, గ్రామీణ అభివృద్ధి, కొప్పుల వేలమ కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్యా బాబు, పీలా గోవిందా సత్యనారాయణ మల్ల సురేంద్ర, ప్రగాఢ నాగేశ్వర రావు, పి వి జి కుమార్, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఆర్టీసీ సిబ్బంది, పెద్ద ఎత్తున దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నరు .



## ఆటో - బైక్ ఢీ వృద్ధురాలు మృతి, మరో యువకునికి తీవ్ర గాయాలు...



**రావికమతం, మార్చి 18, మేజర్ న్యూస్:** ఆటో, బైక్ ఢీ కొన్న ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందగా మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. మండలం లో కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకున్న ప్రమాదంలో . రోలుగుంట మండలం బలిజి పాలెం గ్రామానికి కంట్రెడ్డి దేముళ్ళమ్మ (65) మృతి చెందగా, రావికమతం మండలం వమ్మవరం గ్రామానికి చెందిన పండురు ప్రశాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తకోట నుంచి రోలుగుంట మండలం బలిసిపాలెం వెళుతున్న ఆటో ఎదురుగా రావికమతం మండలం వమ్మవరం నుంచి వస్తున్న బైక్ కొత్తకోట సమీపంలో ఢీకొన్నాయి. ఈ ఘటన లో ఆటో లో ఉన్న దేముళ్ళమ్మ కు తీవ్ర గాయం కాగా, ప్రశాంత్ కు ముఖం పై తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దర్ని కొత్తకోట పి హెచ్ సీ తరలించి ప్రథమ శికిత్స అందించారు. అనంతరం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడం తో దేవుళ్ళమ్మ మృతి చెందింది. ప్రశాంత్ ను మెరుగైన శికిత్స నిమిత్తం విశాఖ కె జి హెచ్ కు తరలించారు. సమాచారం అందుకున్న కొత్తకోట ఎస్ ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతి రాలు దేముళ్ళమ్మ కు నలుగురు కుమార్తెలు ఉన్నారు...




# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## నెల్లిమర్లలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఎమ్మెల్యే లోకం నాగమాధవి



**నెల్లిమర్ల, మార్చి 18, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతికి, వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి స్పష్టం చేశారు. బుధవారం నెల్లిమర్ల పట్టణంలోని రామతీర్థం జంక్షన్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. దివ్యాంగులు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా, గౌరవంగా జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్‌ను రూ. 2వేలు నుండి రూ. 6వేలు కు (రెండు రెట్లు) పెంచి, వారి ఆర్థిక భరోసాను ప్రభుత్వం చాటుకుందని ఆమె గుర్తు చేశారు. నిరుపేద దివ్యాంగులు వైద్యం, విద్య లేదా ఇతర పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఎదురయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతగానో దోహద పడుతుందని వివరించారు.

దివ్యాంగుల కళ్లల్లో ఆనందం చూడటమే మా ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వారి అవసరాలను గుర్తించి, అండగా నిలవడంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ రాజు, తహశీల్దార్ కె శ్రీకాంత్, మాజీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన నెల్లిమర్ల నగరపంచాయతీ అధ్యక్షులు రవ్వా నాని, యువజన విభాగం అధ్యక్షులు అప్పికొండ రవికుమార్, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, గంటా సత్యనారాయణ, అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవిందరావు, కరిమజ్జి గోవిందరావు, పతివాడ అచ్చింనాయుడు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం... రైతులకు వరం

## – ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు




**బాడంగి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తోందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లంపేట గ్రామంలో ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు పాల్గొని రైతుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. వారు రైతులతో నేరుగా మమేకమయ్యారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ కార్యక్రమం ద్వారా పంటల సాగు, యాంత్రీకరణ, సబ్సిడీలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ, వెటర్నరీ, ఎనర్జీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతి రోజు సుమారు 90 మంది రైతుల వివరాలను సేకరిస్తున్నారని వెల్లడించారు. రైతుల సాగు పరిస్థితులు, అవసరాలు, సమస్యలను నమోదు చేసి రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సమగ్ర వ్యవసాయ ప్రణాళిక రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతుల ఇళ్లకు వెళ్లి కార్యక్రమం ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. మండలంలోని రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను గ్రామ స్థాయి అధికారుల ద్వారా పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ, నాగిరెడ్డి రామారావు, ఎంఏఓ జి. సూర్యప్రకాష్, సర్పంచ్ వంగపండు పద్మావతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది

## – 62 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**బాడంగి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బాడంగి గ్రామంలోని ముస్లిం కాలనీలో గల మసీదు వద్ద బుధవారం 'రంజాన్ తోఫా' పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బేబీ నాయన తన స్వంత నిధులతో అందించిన బియ్యం, జీడిపప్పు, పంచదార, సేమియా, గోధుమపిండి వస్తువులతో కూడిన బ్యాగులు మండలంలోని 62 పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, బాడంగి గ్రామ ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్, అంబటి తవిటి నాయుడు గ్రామ పెద్దలు, ముస్లిం పెద్దలు పాల్గొని లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ వంటి పవిత్ర పండుగ సందర్భంలో పేద ముస్లిం కుటుంబాలకు తోడుగా నిలవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే బేబీ నాయన ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన మసీదులో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంపై ముస్లిం కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థిక, సామాజిక పురోగతే లక్ష్యంగా పనిచేస్తోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, పండుగలు సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు ఆకాంక్షించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పెంటు సాహెబ్, మోధీన్(తౌడు) తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను, నీటి ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

## – అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు



**విజయనగరం కార్పొరేషన్ (మేజర్ న్యూస్) :** నగరంలో ఆస్తి పన్ను, నీటి ఛార్జీల వసూళ్ల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. అలాగే ఏక మొత్తంలో పన్ను చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీ పొందేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని చెప్పారు. 59వ నెంబర్ సచివాలయం పరిధిలో బుధవారం పన్ను వసూళ్లపై సమీక్షించారు. సచివాలయ పరిధిలో ఆస్తుల వివరాలు, ఖాళీ స్థలాల వివరాలు, కొళాయి కనెక్షన్ల సంఖ్య వంటి వాటితో పాటు ఇప్పటి వరకు ఎంత మేర వన్ను వసూలు చేశారు. ఇంకా ఎంతమేరకు వసూలు చేయాలి అనే అంశాలపై ఆరా తీశారు. మందకొడిగా పన్ను వసూలు ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో శతశాతం పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. అందువల్ల రెవెన్యూ సిబ్బంది, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు శెలవు దినాలలో కూడా పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ఇంత నిర్లక్ష్యమా

- తాగునీటి వనరుల మధ్య మరుగుదొడ్లు నిర్మాణమా
- తాగునీరు కలుషితమైతే నష్టం ఎవరికి
- నిర్మాణ పనులను అడ్డగించిన భోగాపురం గ్రామ నాయకులు
- అధికారులు చెబితేనే ఇక్కడ కడుతున్నామంటూ గుత్తేదారుల వాదన





**భోగాపురం, మార్చి 18, మేజర్ న్యూస్ :** భోగాపురం జాతీయ రహదారి పక్కన నిర్మాణం జరుగుతున్న రైతు బజారు పనులకు సంబంధించి మరుగుదొడ్లు నిర్మాణాన్ని స్థానిక గ్రామ పెద్దలు అడ్డుకున్నారు. ఇప్పటికే రైతుబజారు పనులు పూర్తి కాగా దీనికి సంబంధించి మరుగుదొడ్ల కోసం గుంతను తవ్వగా అటుగా తాగునీటి పైపు లైన్లు వెళుతున్నాయని నీరు కలుషితమైతే ప్రజలు అనారోగ్యం పాలవుతారంటూ అక్కడికి వచ్చిన కొందరు గ్రామ పెద్దలు పనులను అడ్డగించారు. ఇటీవల కాలంలోనే రైతుబజారు నిర్మాణ పనులకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే లోకం నాగుమాధవి శంకుస్థాపన చేయగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సంబంధిత గుత్తేదారులు ఆయా పనులు చేపట్టే క్రమంలో వారిని అడ్డగిస్తూ తక్షణమే నిర్మాణాన్ని ఆపాలని తాగునీటి పైపులైన్లకు ఇబ్బంది కలగకుండా నిర్మాణం చేసుకోవాలంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖాధికారులే ఇక్కడ తవ్వమని మాకు చెప్పారని ఇప్పుడు మీరు ఇలా అడ్డగిస్తే ఎలా అంటూ ప్రతి వాదనకు దిగారు. ప్రస్తుతం నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ ఇష్టానుసారంగా పనులు చేస్తే ఊరుకునేది లేదంటూ పెద్దలందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి సంబంధిత శాఖాధికారులు తాగునీటి పైపులైన్లకు ఇబ్బంది లేకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎక్కడ గుంతను తవ్వమంటారో అక్కడే తవ్వుతామంటూ సంబంధిత గుత్తేదారుడు చెప్పి అక్కడి నుంచి వెనుదిరిగారు.




## గ్యాస్ సరఫరా నిరంతరం సరఫరా చెయ్యాలి



### సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్

**పాలకొండ (మేజర్ న్యూస్) :** పాలకొండలోని వేంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ బుధవారం తనిఖీలు చేశారు. నిల్వ రిజిస్టర్ను పరిశీలించి సరఫరా పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ బుకింగ్కు వచ్చిన ప్రజలు ఆందోళన చెందవద్దని, తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు. సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## మానవత్వం చాటుకున్న శక్తి టీం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వండువ - పాపం పేట జంక్షన్ మధ్యలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మూర్ఛ వ్యాధితో స్పృహ తప్పి పడిపోగా అటుగా వస్తున్నా శక్తి టీం సభ్యులు ప్రకృతి మరియు గణపతి, గణేష్లు అతనిని చూసి ప్రధమ చికిత్స చేసి దగ్గరలో ఉన్న షాప్ వద్దకు తీసుకెళ్లి భోజనం పెట్టి సపర్యలు చేయగా దగ్గరలో ఉన్న వండువ జంక్షన్ ప్రజలు శభాష్ పోలీస్ అంటూ మెచ్చుకున్నారు.

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని పాల కొండ నియోజకవర్గ కేంద్రంలో శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. ఈ పదకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు. ఇది వరకు దివ్యాంగులు బస్సు ఛార్జిలలో 50% ప్రభుత్వ రాయితీతో ప్రయాణం సాగించేవారు దివ్యాంగుల సమస్యను ప్రభుత్వం గుర్తించి పూర్తి ఉచిత ప్రయాణానికి ప్రవేశపెట్టిన దివ్యాంగశక్తి పథకాన్ని పాలకొండలో ఎమ్మెల్యే జయకృష్ణ ప్రారంభించారు. దివ్యాంగులతో కాసేపు మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే 3వేల రూపాయిలు ఉన్న పింఛనును 6వేల రూపాయిలకు రెట్టింపు చేసిందని, ఎన్నికలకు ముందు మూడు నెలల కాలంనుండే ఇస్తామని చెప్పిన పింఛను పెంపులో భాగంగా నెలకు 3వేల చొప్పున ఉన్న 9వేల బకాయిలను కూడా పెంచిన పింఛనుతో పాటు మొదటి నెలలోనే అందించి దివ్యాంగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. గతంలో ఉన్న 50% రాయితీని పూర్తిగా ఉచితప్రయాణంగా మారుస్తూ దివ్యాంగ శక్తి పథకానికి నేడు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని, భవిష్యత్తులో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వారి అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జయకృష్ణ తెలిపారు. ఈయన తో పాటు ఎంపిపి భాను, గంట సంతోష్, కర్నెన అప్పలనాయుడు,కొండదాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో యశ్వంత్ ప్రతిభ




**పాలకొండ,మేజర్ న్యూస్ :** జవహర్ నవోదయ-2026,6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో వాటపాగు గవర్నమెంట్ పాఠశాల విద్యార్థి చిరంజీవి వారాడ యశ్వంత్ 95/100 మార్కులతో జిల్లా ర్యాంకు 19తో ఓపెన్ క్యాటగిరిలో సీటు సాధించాడు. గతంలో కూడా మా విద్యార్థి చిరంజీవి గొర్లె ప్రశాంతరామ్ S/O శంకర్రావు కూడా ఓపెన్ క్యాటగిరిలో నవోదయ సీటును పొంది, మా పాఠశాలకి ఎంతో పేరు తీసుకొచ్చారు. మా పాఠశాలలో స్కూలు సిలబస్తో పాటు, నవోదయ సిలబస్ను పూర్తిగా, ఉచితంగా పిల్లలకు బోధిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మా విద్యార్థిని ఎంఈఓలు పర్రి కృష్ణమూర్తి, సోంబాబు, ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు వాసు, వెంకటరమణ, శ్రీకాంత్లు అభినందించారు.

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం : మార్చి 18, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ కింద ప్రకటించిన దివ్యాంగ శక్తి పథకాన్ని పార్వతీపురంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సాయం సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వం కూటమి ప్రభుత్వం దివ్యాంగుల కోసం అనేక కార్యక్రమాల అమలు చేస్తోందని తెలిపారు. వీటిలో భాగంగా 3000 పెన్షన్ మొత్తాన్ని 6000 కు, 5000 పెన్షన్ మొత్తాన్ని పదివేలకు, 10000 పెన్షన్ మొత్తాన్ని 15 వేలకు పెంచి దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వెల్లడించారు. అలాగే ఉద్యోగ, విద్యా అవకాశాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పిస్తున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దివ్యాంగుల కోసం విశాఖలో త్వరలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానందని తెలియజేశారు.దివ్యాంగుల కోసం ప్రభుత్వం త్వరలో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా ఉద్యోగ క్రీడల పరంగా దివ్యాంగులు మరింత ఉన్నత స్థితికి చేరుకునేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే బస్సులో కండక్టర్ అవతారం ఎత్తి ట్విన్ మిషన్తో ఉచిత టిక్కెట్లు కట్ చేసి దివ్యాంగులకు అందజేశారు. దివ్యాంగులంతా థాంక్యూ సీఎం సార్, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ చంద్ర దివ్యాంగులకు భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి, టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు

### - అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించాలి : సీతానగరం ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి



**గరుగుబిల్లి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** గ్రామాల్లో నాటు సారా తయారు చేయడంతో పాటు రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామం లో బుధవారం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై సీతానగరం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి మాట్లాడుతూ నాటు సారా సేవించడం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈమేరకు గ్రామాల్లో నాట్ సారా తయారు చేయడం రవాణా చేయడం మరియు విక్ర యిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా నాటుసారా, మద్యం విక్రయాలు చేపడితే సమాచారం అందించాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి కోరారు. గ్రామాల్లో నాటు సారా మరియు మద్యం విక్రయాలు చేపడితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902373 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ ఇన్‌స్టాలేషన్‌పై యువతకు శిక్షణ

### - ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్

**సీతంపేట మార్చి 18 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిఐ కళాశాలలో పీఎం కేవీవై 4.0 కార్యక్రమం కింద పీఎం నవ్య పథకం ద్వారా యువతకు సోలార్ పివి ఇన్స్టాలేషన్ హెల్పర్ కొరకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ బుధవారం ప్రారంభించారు. ఈ శిక్షణకు 25 మంది హాజరైనట్లు తెలిపారు. వీరికి 45 రోజులపాటు సోలార్ పీవీ ఇన్స్టాలేషన్ హెల్పర్ కు అవసరమయ్యే శిక్షణను ఇప్పించనున్నట్లు పీవో తెలిపారు. ఈ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా జాబ్ మేళాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఇతర అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దివ్యాంగుల సంక్షేమంలో మరో ముందడుగు

**➤ ఉచిత బస్సు ప్రయాణం పథకం (దివ్యాంగ శక్తి ) ప్రారంభం ➤ రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చంనాయుడు, ➤ స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండుశంకర్**

**శ్రీకాకుళం మార్చి 18 మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పథకాన్నిశ్రీకాకుళం నియోజకవర్గం రాగోలులోరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేస్తూ కేవలం రెండు నెలల్లోనే ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ నిర్ణయం ద్వారా దివ్యాంగుల ఆత్మగౌరవం పెరగడంతో పాటు వారికి మరింత స్వావలంబన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు చేరుకోవడం ఇకపై సులభమవుతుందని తెలిపారు. ప్రతి వర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. దివ్యాంగులకు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఈ ఉచిత ప్రయాణం వర్తించనుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో



లక్షలాది మంది దివ్యాంగులకు ప్రయోజనం కలగనుంది అని తెలిపారు.. అనంతరం దివ్యాంగులతో కలిసి కూర్చునిరాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చంనాయుడు, స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండుశంకర్ , జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ భోజనం చేయడం విశేషం. మంత్రి , ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి ప్రయాణించి, భోజనం చేయడంతో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పాండ్రంగి శంకర్, ఏపీడబ్ల్యూఈడీసీ స్టేట్ డైరెక్టర్ పీఎంజే బాబు, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, టౌన్ జనరల్ సెక్రటరి కోరాడ హరిగోపాల్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది,ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతిభాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులురెడ్డి గిరిజాశంకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు పిరియా మాధవి , రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ రమణ మాదిగ ,మదరపువెంకటేష్, దేవళ్ల విశ్వనాథ్ ,యజ్జల బాలమణి, కూటమి నాయకులు,దివ్యాంగ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు .

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

**– ఎమ్మెల్యే ఆదేశాలతో అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ**

**పలాస, మార్చి 18, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల.కామేశ్వరరావు అన్నారు.తమ నాయకురాలు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాలు మేరకు బుధవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు.అనంతరం



ఆయన మాట్లాడుతూ "పేదవాడి ఆకలి కేకలు వినకూడదు" అనే స్వర్గీయ నందమూరి తారక రామారావు మహోన్నత ఆశయానికి,"ప్రతి పేదవాడి కడుపు నింపాలి" అనే సిఎం నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి ప్రతిరూపం అన్నా క్యాంటీన్లు అని కామేశ్వరరావు అన్నారు.కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని అందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందని అన్నారు.అన్నా క్యాంటీన్ నిర్వహణను,పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.వంటశాలను,నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి,నాణ్యతా ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అక్కడ భోజనం చేస్తున్న పేదలతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. "కేవలం 5 రూపాయలకే ఇంత మంచి భోజనం దొరకడం మా అదృష్టం సార్.ఇక్కడ అన్నం చాలా రుచిగా,శుభ్రంగా ఉంటుంది" అని వారు ఆనందం వ్యక్తం చేయగా కామేశ్వరరావు భావోద్వేగానికి గురయ్యారు.గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా మూసివేసిన ఈ క్యాంటీన్లను తమ ప్రభుత్వం తిరిగి ప్రారంభించి పేదలకు అండగా నిలిచిందని అన్నారు.కేవలం 5 రూపాయలకే ఇంత శుభ్రమైన,రుచికరమైన భోజనం అందించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డు మాజీ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ,క్లస్టర్ ఇన్‌చార్జ్ సవర రాంబాబు,లేబర్ యూనియన్ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి,బద్రి గోపాల్ రావు తోపాటు పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తి యాప్ అవగాహన కార్యక్రమం..

**శ్రీకాకుళం, మార్చి 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం సర్కిల్ శక్తి టీం 1 ఇన్చార్జి, ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో బుధవారం శక్తియాప్ అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని గిరిజన గురుకుల ఆశ్రమ



పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు యాప్ ఉపయోగాలు తెలియజేస్తూ, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలు వినియోగం, రవాణాకు పాల్పడితే పోలీసు చర్యలు చట్టాల గురించి తెలియజేశారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు ట్రాఫిక్ చట్టాలు, శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు. అన్ని రకాల పోలీస్ సహాయానికి శక్తి యాప్ ఉపయోగించవచ్చును అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ పోలీసు సంవత్సరాలు అందించేందుకు శక్తి యాప్ను రూపొందించిందని, అందరూ యాప్ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, శక్తి టీం సభ్యులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాటమే అసలైన పండుగ



**నరసన్నపేట, మార్చి, 18 మేజర్‌న్యూస్** :రాష్ట్ర ప్రజలకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల గొంతుకగా నిలవడమే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు.జగనన్న వెంటే మా ప్రయాణం:"అధికారం ఉన్నా లేకపోయినా మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి వెంటే మా ప్రయాణం. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడటం ఆయన నేర్పిన పాఠం. ఈ నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ముఖ్యంగా రైతాంగం, అణగారిన వర్గాల సమస్యలు తీరాలని కోరుకుంటున్నాను" అని కృష్ణదాస్ పేర్కొన్నారు.షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలకు సంకేతమని, రాబోయే రోజుల్లో ప్రతిపక్షంగా ప్రజల హక్కుల కోసం మరింత రాజీలేని పోరాటం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండి, జగనన్న ఆశయాల సాధనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# ఉగాది అందరి జీవితాల్లో వెలుగు నింపాలి

**– వైఎస్ఆర్సీపి యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..**



**నరసన్నపేట మార్చి 18 మేజర్‌న్యూస్** : నరసన్నపేట నియోజకవర్గ వైయస్సార్సీపీ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నియోజకవర్గ ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో శుభం జరగాలని కోరుకున్నారు. ఈ ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని, రైతు సోదరులందరికీ వ్యవసాయం ఫలవంతం కావాలని, కార్మిక, శ్రామిక,కర్షక, ఉద్యోగ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉగాది నుండి ఆరంభమయ్యే శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. సమాజానికి అన్నం పెట్టే రైతన్న క్షేమంగా ఉండాలన్నారు. వ్యవసాయరంగం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సవాలతో పండగ జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు అందుకోవాలని కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. తెలుగు ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.


ఉగాది మరియు శ్రీ రామ నవమి
శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గారు
మాజీ ముఖ్య మంత్రి వర్యులు
గౌ॥ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) గారు
భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి. ఇన్‌ఛార్జ్,
జిల్లా పరిషత్ ఛైర్మన్, - విజయనగరం
YSRCP జిల్లా అధ్యక్షులు, విజయనగరం.
శ్రీ యర్ర అప్పలరాజు గారు
మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్


శ్రీ పరాభవ నామ
సంవత్సరాది
ఉగాది
శుభాకాంక్షలు
ఐ లవ్ మై ఇండియా
రామదీక్షిత్ పౌల్ట్రీ & ఫౌల్-జి ప్లైయాస్ బ్రిక్స్ ఇండస్ట్రీస్
MOB: 96668 20999, 96668 22999


శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధువులకు
భాస్కర ప్లాస్టిక్, బాస్కర రిబ్బన్ స్టోర్స్ వారి
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.
భాస్కర రిబ్బన్ స్టోర్స్
హోల్‌సేల్ డీలర్స్: రిబ్బన్, రుమాల్, శారీ ఫాల్స్
& జనరల్ గూడ్స్
డోర్ నెం: 26-1-101, బౌడారారోడ్, పండావీధి,
విశాఖపట్నం. సెల్: 9866006333
భాస్కర ప్లాస్టిక్
హోల్‌సేల్ డీలర్స్ : ఆల్ వెరైటీస్ ఆఫ్ ప్లాస్టిక్ ఐటమ్స్
& హౌస్ హోల్డ్ ఐటమ్స్
డోర్ నెం: 26-1-101, బౌడారారోడ్, పండావీధి,
విశాఖపట్నం. ఫోన్: 0891-2569599


గౌ॥ శ్రీ డా॥ సందీప్ పంచకర్ల గారు
గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,నాయకులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ రౌతు నాగరాజు గారు
PACS, ఛైర్మన్, వేములవలస
ఆనందపురం మండలం
ఇట్లు
శ్రేయోభిలాషి


Sunflower
Silver Jubilee School
ESTD : 1978
48 YEARS
Our Facilities :
COMPUTER LAB
ENGLISH LAB
MATHS LAB & ABACUS
VEDIC MATHS
SCIENCE LAB
EDUCATIONAL TRIPS
YOGA & GAMES
DANCE & DRAWING
ROBOTICS SCOUTS & GUIDES
QUIZ & OLYMPIAD
ADMISSIONS
OPEN
2026-2027
NURSERY to X Std.

## వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లకు ఘన సన్మానం

**పార్టీని నమ్మిన వారికి వైఎస్సార్‌సీపీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి**
**- మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** పార్టీని నమ్మిన వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో బొబ్బిలి మున్సిపల్ వైఎస్ఆర్సిపి పార్టీ కౌన్సిలర్లకు, కోఆప్షన్ మెంబర్స్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ లను ఘనంగా నిర్వహించారు.నేటితో బొబ్బిలి మున్సిపల్ కౌన్సిలర్ల పదవి బాధ్యతలు పూర్తి అవడంతో వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించారు. వారితో పాటు బొబ్బిలి నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాళికాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పూసపాటి రేగ, మార్చి 18 (మేజర్ న్యూస్) :** అమావాస్య పర్వదినం కావడంతో బండలోంలోని కుమిలి ద్వాదశ దేవాలయం లో వేంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలను బుధవారం నిర్వహిం చారు. అమ్మవారికి వివిధ వర్ణాలతో కూడిన శుద్ధోదక స్నానం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి ప్రసాద్ అమ్మవారికి దేవి ఖడ్గమాలతో పాటు లలిత సహస్ర నామాలతో కూడిన కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ప్రత్యేక అధికారి హోదాలో...**

## నేడు మున్సిపల్ ఆఫీసుకు కలెక్టర్ రాక



**విజయనగరం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి గురువారం నగర పాలక సంస్థ కార్యాలయానికి రానున్నారు. ఈమేరకు నగర పాలక సంస్థ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొద్దిసేపు అధికారులు, ఉద్యోగులతో సమావేశమవుతారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చిస్తారని తెలిసింది. పాలకవర్గం పదవీకాలం గడువు మంగళవారంతో ముగిసిన నేపథ్యంలో ప్రత్యేక అధికారిగా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకనుంచి ప్రత్యేక అధికారి నేతృత్వంలో నగర పాలక సంస్థ పాలన జరుగుతుంది. 2021 మార్చి 18వ తేదీన పాలకవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి అయిదేళ్ల పాటు పాలకవర్గ సభ్యులు పాలన సాగించారు.

**ప్రత్యేక దృష్టి సారించాలి :** నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డి పాలనాపరమైన వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంతవరకు ప్రజాప్రతినిధులు సారధ్యంలో రాజకీయాలతో ముడిపడిన పాలన సాగింది. రాజకీయ ఒత్తిడి,జోక్యం వల్ల అధికారులు నామమాత్రంగా ఉండేవారు. ఇకనుంచి కలెక్టర్ నేతృత్వంలో నగర పాలనకు శ్రీకారం చుట్టడంతో అధికారులు తమ మైండ్ సెట్ మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, హెల్త్ విభాగాల్లో అధికారులు, ఉద్యోగుల పనితీరుపై అనేక ఆరోపణలు ఉన్నాయి.

**ప్రక్షాళన చేయకపోతే ఇబ్బందే :** నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయకపోతే పాలనాపరమైన వ్యవహారాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కార్యాలయంలోని అన్ని విభాగాల్లోనూ ఉద్యోగం కంటే రాజకీయ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తే ఉద్యోగులు ఎక్కువమంది ఉన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే లోకం మాధవి



**నెల్లిమర్ల, మార్చి 18 (మేజర్ న్యూస్) :** ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్‌ను పురస్కరించుకుని, నెల్లిమర్ల పట్టణంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి'రంజాన్ తోఫా' సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఆమె చాటిచెప్పారు. ?పట్టణంలోని ప్రధాన మసీదులో ఎమ్మెల్యే మాధవి స్వయంగా ముస్లిం కుటుంబాలకు సరకుల కిట్లను అందజేశారు. పండుగ పూట పేద ముస్లిం సోదరులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, వారి ఆర్థిక, సామాజిక ఎదుగుదలే ధ్యేయంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, పండుగలు అందరి మధ్య సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, జనసేన సీనియర్ నాయకులు చనమల్లు వెంకటరమణ, జనసేన నగరపంచాయతీ అధ్యక్షులు రవ్వా నాని, యువజన విభాగం అధ్యక్షులు అప్పికొండ రవికుమార్, నాయకులు యడ్ల గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, పతివాడ అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే బేబినాయన**




**బొబ్బిలి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం గౌరవ బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు బేబీ నాయన సీతయ్యపేట గ్రామం సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం వెళ్లి మొన్న విడుదల చేసిన అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ లబ్ధి చేకూరిన లబ్ధిదారులతో మాట్లాడడం జరిగింది. అదే విధంగా ముఖ్యమంత్రి చెప్పిన పంచ సూత్రాలుపై రైతులకు అవగాహన కల్పించి డిమాండ్ ఆధారిత పంటల వైపు మొగ్గు చూపాలని పంటల మార్పిడి చేయించాలని నీటి భద్రతపై రైతులు అవగాహన కలిగి ఉండాలని వంటి విషయాలు రైతులతో చర్చించడం జరిగినది అలాగే రైతు విజ్ఞానవంతుల అవ్వాలని శాస్త్రీయంగా ముందంజలో ఉండాలని వ్యవసాయ సాంకేతికత అందించే మొబైల్ యాప్ గురించి మాట్లాడడం జరిగింది రైతులతో ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి నారాయణ గారు అల్లాడి భాస్కరరావు ఎంపీటీసీ వెన్నెల నాగరాజు అలాగే హార్టికల్చర్, వెటర్నరీ మండల అధికారులు పాల్గొన్నారు.

## టీబీ లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోండి

**- వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య**



**పూసపాటిరేగ, మార్చి 18 (మేజర్ న్యూస్) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం వారోత్సవాల సందర్భంగా బుధవారం పూసపాటిరేగ గ్రామ ప్రజలకు మరియు కేజీబీవీ వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పిహెచ్‌సి పూసపాటిరేగ వైద్యాధికారులు డాక్టర్ ప్రమీల దేవి డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా టీబీ వ్యాధి గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ ప్రమీలాదేవి, డాక్టర్ కృష్ణ చైతన్యలు మాట్లాడుతూ, టీబీ వ్యాధి ముఖ్య లక్షణాలు రెండు వారాలకుపైగా దగ్గు, జ్వరం, కఫం పడటం, కఫంలో రక్తం కనిపించడం, రాత్రివేళల్లో జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటివని తెలిపారు. ఈ లక్షణాల్లో ఏ ఒక్కటి ఉన్నా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయిన వారు ప్రభుత్వం అందించే ఉచిత చికిత్సను ఆరు నెలలు పూర్తి కాలం తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అలాగే, టీబీ రోగులకు పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ.1000/లు చొప్పున వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని టీబీ వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వేదమని, హెల్త్ సూపర్వైజర్లు ఉమాపతి నానమ్మ, ఆరోగ్య సహాయకులు ఆర్ వి రమణ,టీబీ సూపర్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్, ఏఎన్ఎం లీల,గౌతమీ,రాధ మిట్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ దివ్య సింధుజ,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలి

**- నెల్లిమర్ల జూట్ మిల్లు రిటైర్డ్ కార్మికుల గర్జన**




**నెల్లిమర్ల, మార్చి 18, మేజర్ న్యూస్ :** తమ జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచిన కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని నెల్లిమర్ల జూట్ మిల్లు రిటైర్డ్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నెల్లిమర్ల జ్యూట్ మిల్ వద్ద ఈపీఎఫ్ కనీస పింఛనును రూ. 9,000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ కార్మికులు నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో ఈపీఎఫ్ పెన్షనర్ల సంఘం నాయకులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా, లక్షలాది మంది పెన్షనర్ల జీవితాలతో ముడిపడి ఉన్న కనీస పింఛను అంశంపై నోరు మెదపకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 80 లక్షల మంది ఈపీఎఫ్ పింఛను దారులు ఉన్నారు. కేంద్ర ఈపీఎఫ్ ట్రస్ట్ వద్ద కార్మికులకు చెందిన సుమారు 10 లక్షల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ నిరుపయోగంగా ఉందని, ఈ నిధులు ఉన్నప్పటికీ పెన్షన్ పెంచకపోవడం అన్యాయమన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గతంలోనే కనీస పింఛనును రూ. 7,500లకు పెంచాలని కేంద్ర కార్మిక శాఖకు సిఫార్సు చేసింది. ఆ సిఫార్సులను బుట్టదాఖలు చేయకుండా తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎన్నిసార్లు గెలిస్తే అన్నిసార్లు పెన్షన్లు పొందుతున్నారు. కానీ, జీవితాంతం కష్టపడి తమ పింఛను కోసం నిధులు కేటాయించిన కార్మికులకు మాత్రం మొండిచేయి చూపుతున్నారని విమర్శించారు. కార్మికుల సొమ్మును కేంద్ర ప్రభుత్వం షేర్ మార్కెట్‌లో పెట్టి వ్యాపారం చేస్తోందని, ఇది ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మాకు పెట్టే బిక్ష కాదు.. అది మా హక్కు!" అని కార్మిక నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొయిద తవిటి నాయుడు, పతివాడ సత్యం, ఆదినారాయణ మరియు పెద్ద సంఖ్యలో రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.



# ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ

## రైతుల కోసమే "రైతన్న మీకోసం కార్యక్రమం : ఎడి కోటేశ్వరరావు

**మెరకముడిదాం మార్చి 17 (మేజర్ న్యూస్) :** రైతన్నల కోసం "రైతన్న మీకోసం" కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చీపురుపల్లి వ్యవసాయ శాఖ డివిజనల్ ఏడి ఎన్. కోటేశ్వరరావు, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కె. భారతి అన్నారు. బుధవారం మెరకముడిదాం మండలం, గరుగుబిల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో గల రైతులకు ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గారైన, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కె.భారతి విజయనగరం వారు మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకం, పంటల మార్పిడి, పచ్చి రొట్టెలు ప్రాముఖ్యత, చిరుధాన్యాల సాగు గురించి రైతులకు వివరించారు. చీపురుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.కోటేశ్వర రావు మాట్లాడుతూ "రైతన్న-మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు, సాంప్రదాయ వ్యవసాయ పంటల గురించి వివరించారు. వరి, మొక్కజొన్న, చెరుకు, ప్రత్తి నుంచి అధిక దిగుబడి మరియు ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల సాగు దిశగా తక్కువ శ్రమ మరియు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం దిశగా ఉద్యాన పంటల సాగు చేయాలన్నారు.

పంటల వైవిధ్యీకరణ దిశగా అడుగులు, గ్రామాల్లో మార్గదర్శి రైతుల గుర్తింపుతో అధిక విలువనిచ్చే ఉద్యాన పంటల సాగుకు తొలి అడుగు వేయాలని అన్నారు మిగిలిన రైతులకు ఆదర్శం, అధిక ఆదాయం దిశగా వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యత మరియు ప్రభుత్వ సహకారం గురించి వివరించారు. వర్షాభావ పరిస్థితులలో ఉపయోగపడే విత్తన గుళికల తయారీ విధానము ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చేసి రైతులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం.అనురాధ, వివిఎ అనూష గ్రామ సర్పంచ్ అవాల అప్పల నాయుడు, మండల ప్రాదేశిక సభ్యులు చందక. చిరంజీవి నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎదకు వచ్చిన పాడి పశువులకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్ తప్పనిసరి



**చీపురుపల్లి మార్చి 18 మేజర్ న్యూస్ :** ఎదకు వచ్చిన ప్రతి పాడి పశువుకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్లు తప్పనిసరిగా రైతులు వేయించాలని ఆ శాఖ విజయనగరం డివిజన్ ఉపసంచాలకులు ఎన్ దామోదర్ రావు సూచించారు. మండలంలోని పుర్రెయవలస గ్రామంలో రాష్ట్ర పశు గణాబివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భాధారణ ద్వారా పుట్టిన ఆడ దూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంను గ్రామ సర్పంచ్ సారిక మోహనరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయనగరం డివిజన్ ఉపసంచలకులు ఎన్.దామోదర రావు దూడలను పరిశీలించి వాటి పోషణ విషయంలో తగు సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఎదకు వచ్చిన తమ పాడిపశువులకు త్రిబుల్ ఎస్.గర్భాధారణ ఇంజక్షన్లు వేయించాలని రైతులకి వివరించారు. ఈ కార్యక్రమం లో 50 మంది రైతులు తమ దూడల ను ప్రదర్శించారు. పాడి రైతులకు బహుమతులు, మందులు అందజేసిన కార్యక్రమంలో సహాయసంచలకులు సిహెచ్ సుబ్రమణ్యం, చీపురుపల్లి డివిల్‌డిఏ డాక్టర్ జగదీశ్, డాక్టర్ హైమావతి, ఎల్ఎస్ఏ వాసు, ఏహెచ్ఏలు, గోపాలమిత్ర, గ్రామ ఉప సర్పంచ్ కంది అప్పలనాయుడు, కంది రమణ, సారిక రమణ,గురన సత్యం పాల్గొన్నారు.

# పారాది వంతెన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## నీటి పారుదల, ఆర్అండ్‌బి అధికారులతో ఎమ్మెల్యే బేబినాయన సమీక్ష



**బొబ్బిలి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని సాగు నీరు, ఆర్ అండ్ బి పనులు పై సంబంధించిన అధికారులు తో బుధవారం ఎమ్మెల్యే బేబినాయన సమీక్ష సమావేశం కోటలో నిర్వహించారు. ఈ మేరకు గౌరవ శాసనసభ్యులు లిఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి కోటలో నీటిపారుదల శాఖ మరియు ఆర్‌డబీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అలాగే పారాది వంతెన నిర్మాణ పనుల పురోగతి గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. వీలైనంత త్వరగా పారాది వంతెన నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

# మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## - 23న జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలి



**చీపురుపల్లి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు గ్రామాలకు వచ్చే వ్యవసాయ శాఖ అధికారులను నిలదీయాలని, 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు రూ.2400 మద్దతు ధర ఉండగా బయట మార్కెట్లో రూ.1500 నుండి 1600 వరకు మాత్రమే దళారులు కొనుగోలు చేస్తున్నారని దీని కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఒక ఎకరాకు సుమారు 40 క్వింటాల జొన్నలు దిగుబడి అవుతుండగా మార్కెట్లో మొక్కజొన్న రైతులను నిలువు దోపిడీ చేస్తున్న కారణంగా ఒక్కో రైతు ఎకరాకు సుమారు రూ.24 వేలు నష్టపోతున్నారన్నారు. ఈనెల 23న జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మొక్కజొన్న రైతులతో మహాధర్నా చేపట్టినట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు. జిల్లా నలుమూల నుండి మొక్కజొన్న రైతులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రస్తుతం గ్రామాల వారీగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో మొక్కజొన్న రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిలదీయాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా గ్రామాల్లో పంచాంగ శ్రవణం



**తెర్లాం, మార్చి 18 (మేజర్ న్యూస్) :** కొత్త అమావాస్య సందర్భంగా గ్రామాల్లో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం పాములవలస గ్రామ రామ మందిరంలో పంచాంగ శ్రవణశీ పూజారి అమరపు సత్యనారాయణ చేత పూజ ఆచరించి పురోహితులు బ్రహ్మశ్రీ పులకంట శంకర శర్మ యాజ్ వారి పంచాంగ శ్రవణం కడు రమ్యంగా నిర్వహించారు. సంవత్సర ఫలితాలతో పాటు ముఖ్యంగా రైతులకు ఏరువాక ముహూర్తాన్ని ప్రకటించి రైతులు ఏవిధంగా పూజ ఆచరించి పంట ఫలాలు యోగించాలని అందుకు ఆచరించవలసిన విషయాలను గ్రామ ప్రజలకు అందించారు. అదేవిధంగా గ్రహ స్థితిగతులు గ్రామ పంట ఫ లాల అభివృద్ధి ఈ ఏడాది పరాభవ నామ సంవత్సర యొక్క ఫలితాలను అందరికి అందించి ఆనందింప చేశారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు తిమిటి వెంకట చేనులు నామ నక్షత్ర ఫలాలను ప్రజలకు వివరించారు. అలాగే పలు గ్రామాల్లో పంచాయతీ శ్రవణం ఆచరించి నూతన సంవత్సర ఉగాది పర్వదినాన ఆచరించవలసిన విషయాలను కూడా పురోహితులు వివరించి ప్రజలను సంతోషపెట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# సారిపల్లిలో రైతన్న మీకోసం



**నెల్లిమర్ల, మార్చి 18 (మేజర్ న్యూస్) :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నెల్లిమర్ల మండలం సారిపల్లి, గొర్లిపేటలో బుధవారం కూటమి నాయకులు పర్యటించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల అధ్యక్షులు నల్లం శ్రీనువాసరావు అన్నదాత సుఖీభవ అర్హులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతు సంక్షేమ ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సారిపల్లి బాబూరావు, గోపాల మూర్తి, సింగిడి పాపారావు పాల్గొన్నారు.

# తెలుగు వారి కొత్త సంవత్సరాది శుభాకాంక్షలు..

## - ప్రతి ఇంటా సిరి సంతోషాలు వెల్లివిరియాలి
## - జెడ్పీ ఛైర్‌పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం టౌన్, మార్చి 18, మేజర్ న్యూస్ :** తెలుగు వారి కొత్త సంవత్సరాధి 'శ్రీ పరాభవ నామం'లో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జి మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) జిల్లా ప్రజలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు బుధవారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మాదిరి జీవితంలోని కష్టసుఖాల సమ్మేళనానికి ప్రతీకలని, ప్రజలందరూ ధైర్యంతో, ఉత్సాహంతో కొత్త ఏడాదిలో అడుగుపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో జిల్లా కళకళలాడాలని, ముఖ్యంగా రైతన్నలకు ఈ ఏడాది ఎంతో మేలు జరగాలని ఆయన కోరుకున్నారు. మన తెలుగు సంస్కృతి యొక్క అత్యంత పవిత్రమైన, ఆనందమయమైన ఈ ఉగాది పండుగ మనందరి జీవితంలో ఆనందం, దుఃఖం, విజయం, అపజయం, తీపి-చేదు -- అన్ని రుచులనూ సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజల జీవితంలో ఆరోగ్యం, సంతోషం, సంపద, శాంతిని ఉగాది పండుగ తెచ్చిపెట్టాలనీ, అందరి కలలు నిజమవ్వాలనీ, ప్రయత్నాలు విజయవంతమవ్వాలనీ, పాత కష్టాలు తొలగి, కొత్త అవకాశాలు, సానుకూల శక్తి ఉండాలని చిన్న శ్రీను ఆకాంక్షించారు.

## ఫైలేరియా బాధితులకు అండగా 'లెప్రా సొసైటీ'

- లెప్రో సేవలు అభినందనీయం వైస్ ఎంపీపీ తోట



**గుర్ల, మార్చ్18 (మేజర్ న్యూస్) :** లెప్రో సొసైటీ సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు తెలిపారు.బుధవారం గూడెం, పాలవలస గ్రామాల్లో 55మంది ఫైలేరియా రోగులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ఫైలేరియా (బోధకాలు) వ్యాధి గ్రస్తుల కష్టాలను తీర్చేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు లెప్రా సొసైటీ చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. మ్యాన్‌కైండ్ ఫార్మా ఆర్థిక సహకారంతో గుర్ల మండలం గూడెం గ్రామంలో నాడు బాధితులకు ప్రత్యేక పాదరక్షలు మరియు సెల్ఫ్ కేర్ కిట్లను పంపిణీ చేశారు. బోధకాలు ఉన్నవారికి సాధారణ పాదరక్షలు సరిపోవు కాబట్టి, వారి పాదాలకు తగిన విధంగా ప్రత్యేకంగా రూపొందించిన చెప్పులను పంపిణీ చేయడం విశేషం.ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పాటు ఇటువంటి సంస్థల సహకారాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మన పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఫైలేరియాను అరికట్టవచ్చని చెప్పారు.గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ "ఫైలేరియా వ్యాధి తీవ్రతను తగ్గించడంలో స్వయం సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.కిట్లలోని వస్తువులను ఉపయోగించి క్రమం తప్పకుండా పాదాలను శుభ్రం చేసుకోవడం,వ్యాయామం చేయడం ద్వారా ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. లెప్రో ప్రతినిధి రమణ మాట్లాడుతూ మ్యాన్ కైండ్ ఫార్మా ఆర్థిక సహకారం తో పాద రక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్, వై.లక్ష్మణరావు, టిడిపి నాయకులు రెడ్డి సూర్యనారాయణ, ఆర్. రమణ, మాజీ ఎంపీటీసీ ఆర్. సూర్యారావు,లెప్రా సొసైటీ లెంక రమణ, లావణ్య, దీపిక బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి" పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం : ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** బొబ్బిలిలో దివ్యాంగ శక్తి" పథకాన్ని బుధవారం ఎమ్మెల్యే బేబీనాయన ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ "దివ్యాంగ శక్తి" పథకాన్ని మంగళగిరి బస్టాండులో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని తెలిపారు. దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ బస్సు ప్రయాణం చేశారు. బొబ్బిలి పట్టణంలో "దివ్యాంగ శక్తి" పథకాన్ని ఆర్టీసీ బస్టాండులో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కలిసి ప్రారంభించారు. అనంతరం, దివ్యాంగులతో కొంతదూరం ప్రయాణం చేసి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మాట ఇచ్చిన విధంగా ప్రతి ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని, అందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయిరమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాంబర్కి శరత్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి ముగడ అనిల్ , ఏఎంసీ డైరెక్టర్ నర్సుపల్లి వెంకటనాయుడు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బీజేపీ నాయకులు పెంట స్వామినాయుడు, ఎమ్మార్వో ఎం.శ్రీను, ఎంపీడీవో రవి కుమార్, మాజీ కౌన్సిలర్లు, పలు వార్డుల ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.వెయ్యి పింఛన్ పెంచడానికి వైసీపీకి ఐదేళ్లు పట్టింది

- కాబోయే ముఖ్యమంత్రిలా లోకేష్ పాలన - చంద్రబాబు మాట ఇస్తే అమలు తథ్యం : కళా వెంకటరావు





**చీపురుపల్లి మార్చి 18 మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసే నైజం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దని, రూ.వెయ్యి పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు విమర్శించారు. వికలాంగుల ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా సక్సెస్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు పెన్షన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ, విద్యార్థులకు విద్యా దీవెన, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలను ఘనంగా చేపట్టారన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తన తండ్రి బాటలోనే నారా లోకేష్ ప్రయాణిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందజేస్తున్నారన్నారు. గతంలో జరిగిన దుష్ట పాలనను కూకటివెళ్ళతో పెకిలించడానికి అప్పటిలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారని, ఆ పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలను నారా లోకేష్ నెరవేరుస్తున్నారని కాబోయే ముఖ్యమంత్రిగా నారా లోకేష్ ముందుకు సాగుతారని ఈ సందర్భంగా వివరించారు. జాబ్ క్యాలెండర్ ను కూడా సిద్ధం చేశారన్నారు. అనంతరం వికలాంగుల తో కలిసి ఎమ్మెల్యే బస్సులో ప్రయాణం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సహపంక్తి భోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని వికలాంగులతో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజేశ్వరి, డిడిఓ కొత్తకోట హేమసుందరరావు, ఆర్టీసీ అధికారులతో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, అధికార ప్రతినిధి మొగసాల రమేష్, దన్నాన రామచంద్రుడు, పనస మణికంఠ, గరివిడి మండలం నాయకులు సారేపాక సురేష్, పైల బలరాం, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు

- ప్రజా సేవకు మళ్ళీ అంకితం కావాలి - ఐదేళ్ల పాలన పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు : ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిన్నశ్రీను




**విజయనగరం టౌన్, మార్చ్ 18, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఉమ్మడి విజయనగరం జిల్లాలో స్తానిక సంస్థలైన విజయనగరం కార్పొరేషన్, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీలు, నెల్లిమర్ల నగర పంచాయతీల మేయర్, డిప్యూటీ మేయర్లు, ఛైర్పర్సన్లు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకి ఉమ్మడి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్పర్సన్, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనువాసరావు (చిన్న శ్రీను) అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ధర్మపురిలోని తన క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో చిన్నశ్రీను మాట్లాడారు. ఐదేళ్ల పదవీ కాలంలో రెండేళ్లు ప్రతిపక్షంలో ఉంటూ అధికార కూటమి ప్రభుత్వం నుంచి అనేక ఒడుదుడుకులు, సహాయ నిరాకరణ ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల పట్ల, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంతో విశ్వసనీయతతో స్తానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా అంకితభావంతో సేవలందించిన ప్రతీ ఒక్కరూ అభినందనీయులని ప్రశంసించారు.

అదే స్ఫూర్తి, అంకితభావం, విశ్వసనీయతతో తిరిగి ప్రజా సేవకు అంకితం కావాలని చిన్నశ్రీను పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడాలని కోరారు. భవిష్యత్ లో జరగబోయే ప్రతీ ఎన్నికల్లోనూ తిరిగి వైసీపీ గెలుపునకు కృషి చేయాలని చిన్నశ్రీను సూచించారు. ఆనాడు ఉన్న విజయనగరం వైసీపీ శాసన సభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సాలూరు శాసన సభ్యుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, బొబ్బిలి సీనియర్ శాసన సభ్యుడు సంబంగి వెంకట చిన అప్పలనాయుడు, పార్వతీపురం శాసన సభ్యుడు ఆలజంగి జోగారావు, నెల్లిమర్ల సీనియర్ శాసన సభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడుల సహకారంతో స్థానిక సంస్థల పాలక వర్గాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ, ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా స్థానిక సంస్థల అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమని అన్నారు.

# పనుల ప్రగతి సోషల్ ఆడిట్ ద్వారానే

- గ్రామసభల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు సంయమనం పాటించాలి
- గ్రామసభల్లో ప్రతి ప్రశ్నకు సమాధానం ఉండాలి
- ఉపాధి హామీ ఎఫ్ఏలకు ఉపోద్ఘాతం చేసిన ఎంపీడీవో




**భోగాపురం, మార్చి 18 (మేజర్ న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూపారాణి మాట్లాడుతూ 2024-25 కు సంబంధించి చేపట్టిన ప్రతి పనికి రికార్డుల నిర్వహణతో పాటు, చెల్లింపులు జరిగిన విధి విధానాలను క్షుణ్ణంగా చూసుకోవాలన్నారు. ఒకటి రెండు రోజుల్లో డిఆర్పిల ద్వారా గ్రామాల్లో పనులు జరిగిన ప్రదేశాలను పరిశీలిస్తారని, వీరి ద్వారానే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడంతోపాటు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని పిలవాలని సూచించారు. పనులకు సంబంధించి ఎక్కడైనా లోటు పాట్లు వచ్చిన, జాబ్ కార్డులకు పని దినాలు పూర్తిస్థాయిలో కల్పించక పోయినా, సంబంధిత ప్రదేశాలలో వసతులు కల్పించకపోయినా పలు అంశాలపై గ్రామ సభల్లో చర్చించుకునే పరిస్థితులు ఉంటాయని సూచించారు. అలాంటి సందర్భంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తిస్థాయిలో సమయం పాటించి మీరు అడిగే ప్రతి ప్రశ్నకు జవాబు మీ దగ్గర ఉండే విధంగా సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి సూర్యనారాయణ, ఏపీవో భాగ్యలక్ష్మి, పిఆర్ ఏఈ గణేష్, ఈసీ శివప్రసాద్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారులలో ఆందోళన తొలగించాలి

**బ్లాక్ మార్కెట్ లేకుండా చూడాలి**




**పార్వతీపురం, మార్చి 18 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లాలో గ్యాస్ కొరత లేకుండా చూడాలని గ్యాస్ వినియోగ దారులలో ఆందోళన ఉన్న నేపథ్యం లో సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని గ్యాస్ బ్లాక్ మార్కెట్ జరగకుండా పర్యవేక్షణ చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు.పట్టణంలో ఉన్నహెచ్ పి గ్యాస్ ఏజెన్సీని బుధవారం సందర్శించి ఆఫీస్ మేనేజర్తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు వినియోగదారులలో ఆందోళన సృష్టించ కుండా యధాతథంగా బుకింగ్ గ్యాస్ అందించాలని ప్రజలలో ఉన్న అపోహ లను తొలగించాలని పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బత్తినమోహన్ కోరారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వినియోగ దారులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొక్కాపు వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మఱ్రపు తిరుపతిరావు గణేష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్పై అవగాహన కార్యక్రమం

**- శక్తి టీం హెచ్ సి ఉద్దవోలు గురుమూర్తి**

**- ఉమెన్ పీసీలు నిర్మల, పద్మ**



**గరుగుబిల్లి, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ను రూపొందించ డం జరిగిందని ఈమేరకు ప్రతి ఒక్క విద్యార్థిని శక్తి యాప్ను మొబైల్ ఫోన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఉద్దవోలు గురుమూర్తి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరిటెండెంట్ ఎస్వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధి లోని రావివలస గ్రామంలోని కేజీబీ వీ గర్ల్స్ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు శక్తి యాప్పై అవగాహన కల్పించారు.అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజే శారు. హెడ్ కానిస్టేబుల్ గురుమూర్తి మాట్లాడుతూ ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా విని యోగించుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంద న్నారు.మహిళల రక్షణ చట్టం,గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, పోక్సో యాక్ట్, బాల్యవివాహాలు,ఆన్ లైన్ మోసాలు,తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింద న్నారు. సైబర్ నేరాలు జరిగితే తక్షణమే 1930 నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం ఉమెన్ పీసీ నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**మల్లివీడు ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థికి**

## నవోదయ పరీక్షల్లో స్టేట్ ర్యాంకు



**లక్క వరపు కోట మార్చి 18 (మేజర్ న్యూస్) :** మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో 5 వ తరగతి చదువుతున్న మలిరెడ్డి కుశల శ్రీ (మల్లివీడు పంచాయితీ కొత్తపాలెం గ్రామం) కి జవహర్ నవోదయ విద్యాలయం ఎంట్రన్స్ పరీక్షలులో (91.25 మార్కులు తో స్టేట్ ర్యాంక్ (107) వచ్చి ప్రవేశం పొందినదని . ఉపాధ్యాయులు తెలిపారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**- పిల్లలతో కలిసి నేల మీద కూర్చుని భోజనం చేసిన ఎమ్మెల్యే**

**- పిల్లలు పెట్టే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోవడం సిబ్బందిపై తీవ్ర అసహనం**



**పాలకొండ (మేజర్ న్యూస్) :** స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్నభోజన పథకంలో పిల్లలకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆహారం అందుతుందా లేదా అని పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే జయకృష్ణ పిల్లలతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేసారు. సిబ్బంది పనితీరు, ఆహార నాణ్యత విషయంలో ఆయన అసహనానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించేందుకు కృషి చేస్తుంటే నాణ్యత లేకుండా వంటలు వండడం సరైన పద్ధతి కాదని, గిరిజన ప్రాంతాలనుండి ఎక్కువగా పిల్లలు వచ్చే పాఠశాల ఇది అని తల్లితండ్రులు ఎంతో నమ్మకంతో వారిని పంపిస్తున్నారని అటువంటి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం మన భాద్యత అని మధ్యాహ్న భోజన సిబ్బందిని గట్టిగా మందలించారు. మీరు మీ పనితీరు మార్చుకోవాలని విద్యార్థుల విషయంలో ఏ చిన్న తప్పు జరిగినా ప్రభుత్వం ఉపేక్షించదని మరొకసారి ఇది పునరావృతం అయితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్య లోపాన్ని సైతం గుర్తించిన ఆయన వెంటనే స్వచ్ఛత కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. తొందరలోనే మరొకసారి పాఠశాలకు విజిట్ కు వస్తానని అప్పటికి ఏ సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేసారు.

## పెద్దూరు సచివాలయంలో చలివేంద్రం ప్రారంభం

**- ప్రారంభించిన ఎంపీడీవో జి.పైడితల్లి - కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభం**






**గరుగుబిల్లి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** ప్రస్తుత వేసవి కాలంలో మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రధాన రహదా రుల పరిధిలో, బస్సు షెల్టర్లు వద్ద చలివేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి తెలిపారు. మండల పరిధి లోని పెద్దూరు గ్రామ సచివాలయం వద్ద బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర మును ఎంపీడీవో పైడితల్లి ప్రారం భించారు.ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రయాణికులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ చలివేంద్రాలను వేసవికాలం ఆఖరి వరకు కొన సాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ సచివా లయంలో గ్రామస్తులతో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లా డారు.ప్రస్తుత వేసవికాలంలో ఎండల తీవ్రతపై ప్రజల అప్రమత్తం గా ఉండాలని తెలియజేశారు.వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువ సమయంలో వడదెబ్బకు గురికా కుండా ఉండేలా ప్రజలు తగు జాగ్ర త్తలు తీసుకోవాల్సి ఉందన్నారు.

ముఖ్యంగా ఆరు బయట పని చేసేవారు,ఏదైనా పని నిమిత్తం బయటికి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ నీళ్లు తాగడంతో పాటు డిహైడ్రేషన్ తలెత్తకుండా చూసుకోవాలని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. ఎండలో పనిచేసేవారు ఇబ్బందిగా అనిపిస్తే తక్షణమే చల్లని ప్రదేశంలో సేద తీరాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు మధ్యా హ్నం పూట బయటకు వెళ్ళద్దని తెలియజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమం

**- సరిపల్లి రవిబాబు, బాలక్రిష్ణల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు - నాగూరులో సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు**

**- రాశి ఫలాలు చదివి వినిపించిన సరిపల్లి రవిబాబు, బాలక్రిష్ణలు**



**గరుగుబిల్లి , మార్చి 18 (మేజర్ న్యూస్) :** ఉగాది పండుగ ముందు కొత్త అమావాస్య సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. ఈమేరకు ఆయా గ్రామాల్లోని రామాలయాలు వద్ద పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామా ల్లోని రామాలయాలు వద్ద జరిగే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ పురో హితులు విగ్నేశ్వరపూజ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చిన అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమమును నిర్వహించారు. నాగూరులో గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుత రావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదే విధంగా గరుగుబిల్లిలో గ్రామ పురోహితులు సరిపల్లి రవిబాబు,నాగూరు గ్రామం లో అర్చకులు బాలకృష్ణలు ఉగాది నుంచి వచ్చే కొత్త సంవత్సరానికి సంబంధించి రాశి ఫలాలను చదివి వినిపించారు. పంచాంగ శ్రవణం కార్య క్రమంలో నల్ల రవికుమార్, నల్ల తిరుపతి నాయుడు,నల్ల శ్రీరాములునాయుడు,పెదిరెడ్డి గౌరునాయుడు,నల్ల జగదీష్ బాబు, పెదిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, నల్ల గౌరునాయుడు, పెదిరెడ్డి వెంకటనాయుడు, జాగాన జగదీశ్వరరావు,నల్ల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**– ఎంపీపీ ఉరిటి రామారావు**

**– కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు, నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది పండు గను పురస్కరించు కుని మండల ప్రజలకు మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామా రావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) లు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈమేరకు బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావుతో పాటు కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదన రావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడారు. ఈ నూతన సంవత్సరం మండలంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని,అదే విధంగా ప్రతి ఇంటి లో సిరిసంపదలను నింపాలని ఆకాంక్షించారు. ఉగాది అంటే కొత్త యుగానికి ఆది అని, ప్రకృతి కొత్త పుంతలు తొక్కే ఈపర్వదినం మనం దరి జీవితాల్లో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, జయాప జయాలను సమానంగా స్వీకరించాలని ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనకు బోధిస్తాయని వారు పేర్కొన్నారు. రైతాంగానికి ఈఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, వ్యాపార, ఉద్యోగ రంగాల్లోని వారందరికీ ఈ ఏడాది కలిసిరావాలని పేర్కొన్నారు. ప్రజ లందరూ ఈఉగాది పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నట్లు స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు తెలిపారు.

# పట్టణంలో వరుస చోరీ ఘటనలు



**చీపురుపల్లి మార్చి 18 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి పట్టణంలో పట్టపగలే చోరీ ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. రెండు మూడు రోజుల కిందట పట్టణంలోని ఆంజ నేయపురం ప్రధాన రహదారికి అనుకొని ఉన్న టైల్స్ షాపులో దూరి సుమారు రెండున్నర లక్షలు దోచేసిన సంఘటన మరువకముందే బుధవారం మరో దొంగతనం వెలుగుచూసింది. పట్టణంలోని లావేరు రోడ్డు గొల్లవీధిలో ప్రధాన రహదారి వద్ద ఉన్న సిమెంట్, ఐరెన్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి దూరి కౌంటర్ లో ఉన్న సుమారు ఒక లక్ష రూపాయలు నగదు దోచుకొని పరారయ్యాడు. ఇది ఏ అర్ధరాత్రి జరిగిన సంఘటన కాదు మిట్టమధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చోరీ సంఘటన జరిగింది. అయితే ఆయా షాపుల వద్ద సీసీ కెమెరాలు ఉండడం కొంతమేర ఊరట లభిస్తోంది. దొంగతనం జరిగిన తీరు సీసీ కెమెరాల్లో నమోదు అవ్వడం నిందితుడిని పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు భావిస్తు న్నారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితులు తెలిపారు.

# జవహర్ నవోదయ పరీక్షల్లో పాతరేగ విద్యార్థిని ప్రతిభ

**– ఆలిండియాలో 23వ ర్యాంకు**



**రామభద్రపురం, మార్చి 18 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని పాతరేగ గ్రామానికి చెందిన విద్యార్థిని టెక్కలి మౌనిక జవహర్ నవోదయ పరీక్షల్లో ఆలిండియా ఎస్సీ కేటగిరిలో 23వ ర్యాం కు సాధించింది. పాతరేగ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటూ ఈ పరీక్షలు రాసింది. మారుమూల ప్రాంతంలో ఉండి ఇంతటి మెరుగైన విజయం సాధిం చిన మౌనికను మండల విద్యాశాఖాధికారులు ఆమిటి తిరుమల ప్రసాద్, పెంటయ్య, పాఠశాల హెచ్ఎం పెంట సత్యనారాయణ గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

# బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయనని కోటలో కలిసిన ఎంపీ కలిశెట్టి



**బొబ్బిలి, మార్చి 18 (మేజర్ న్యూస్) :** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం సాయంత్రం బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ని కలవడం జరిగింది. గౌరవ ఎంపీ కలిశెట్టిని, ఎమ్మెల్యే బేబినాయన సాదరంగా ఆహ్వానించి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం, ఎమ్మెల్యే బేబీనాయన గ స్థానిక నాయకులను, కార్యకర్తలను ఎంపీకి పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా బొబ్బిలి రైల్వే స్టేషన్లో వయసు పైబడినవారు ప్లాట్ ఫారం దాటేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. లిఫ్ట సదుపాయం కల్పిస్తే వృద్ధులకు సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. లిఫ్ట ఏర్పాటు చేయలేని పక్షంలో రైలింగ్ సదుపాయమైన కల్పించేలా చూడాలని కోరారు. వందేభారత్ రైలుకి బొబ్బిలిలో హాల్టు కోసం అడిగారు. గున్నతోటవలస గేట్ వద్ద అండర్ గ్రౌండ్ పాసింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. వంట గ్యాస్ కొరత గురించి అడుగగా, ఇరాన్ – ఇజ్రాయల్ యుద్ధం కారణంగా కొంతమేర గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు కలిగాయని, కేంద్ర ప్రభుత్వం చొరవతో గ్యాస్ ఇబ్బంది ఇప్పుడు లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద కావలసిన నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఎవరైనా చిన్న కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం, వేసవి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను గురించి, అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు మరియు జిల్లా కలెక్టర్లతో గౌరవ ముఖ్యమంత్రి గారు చర్చించిన పలు అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు, చింతల రామకృష్ణ, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ మహిళా అధ్యక్షురాలు బూర్లి ధనలక్ష్మి, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, బొబ్బిలి పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు కళ్యంపూడి లక్ష్మి, గున్నతోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వర్రావు,మాజీ కౌన్సిలర్ తెంటు పార్వతి, పలు వార్డుల ఇంచార్జులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాలమ్మ తల్లి జాతర



**లక్క వరపు కోట మార్చి 18 (మేజర్ న్యూస్) :** మండలం లో పలు గ్రామాలలో వెలసిన శ్రీ నూకాలమ్మ తల్లి పండగను ఆయా గ్రామాలలో ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఎల్ కోట మేజర్ పంచాయతీ జామి వీధి లో వెలసిన నూకాలమ్మ కి గ్రామస్థులు బుధవారం పండగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మ వారి ఘటాల ఊరేగింపుతో అమ్మ వారికీ పసుపు కుంకుమలుసమర్పించారు సాయంత్రం జాతర నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు మల్లి వీడు గ్రామం లో కూడా నూకాలమ్మ పండగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అన్న సమారాధన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ పండగ సందర్భంగా భక్తులు తమ మొక్కలు చెల్లించుకున్నారు.

# ఏపి గ్రంధాలయం డైరెక్టర్ రౌతును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 18: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ గ్రంథాలయం డైరెక్టర్ పెద్దలు రౌతు రామ్మూర్తి నాయుడు ఇటీవల బాత్రూంలో జారి పడిపోవడంతో కాలు చిన్న ప్యాచర్ అవ్వగా, ఆయనకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించబడింది. అనంతరం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ శంభంగి వేణుగోపాల్ నాయుడు, జగన్నాథపురం గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ , చప్ప శేఖర్, అల్లు త్రినాధ కలిసి రౌతు రామ్మూర్తి నాయుడు ని వారి నివాసంలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**– జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, మార్చి 18 మేజర్ న్యూస్ :** శ్రీ పరాభవ నామ సంవత్సరాదిని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని, జిల్లా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని నేడు అనగా గురువారం ఉదయం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి ఆలయం లో జిల్లా స్థాయి ఉగాది వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయన తెలిపారు. కావున శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ప్రజలందరూ పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# విజయనగరం జిల్లాలో గ్యాస్ కొరత లేదు

**– జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్**

**విజయనగరం, మార్చి 18, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలో కొన్ని మండలలలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉందని, బుకింగ్ చేసిన 45 రోజులైనా సిలిండర్లు అందడం లేదని వచ్చిన వార్తలను జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ క్షేత్రస్థాయి విచారణ గజపతినగరంలోని గ్యాస్ ఏజెన్సీలపై తహసీల్దార్ ద్వారా విచారణ జరిపించగా, సరఫరాలో ఎటువంటి జాప్యం లేదని తేలిందని తెలిపారు. గజపతినగరంలో నిరంతర వంట గ్యాస్ సరఫరా జరుగుతుందని, మండలంలోని రెండు గ్యాస్ ఏజెన్సీలు కలిపి రోజుకు సుమారు 900 సిలిండర్లను డోర్ డెలివరీ చేస్తున్నాయని తెలిపారు. గృహ గ్యాస్ వినియోగదారులకు న్యూ వచ్చిన వెంటనే గ్యాస్ పంపిణీ జరుగుతోందన్నారు. నిఘా మరియు చర్యలులో భాగంగా గ్యాస్ అక్రమ మళ్లింపు జరగకుండా రెవెన్యూ, సివిల్ సప్లైస్ మరియు విజిలెన్స్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే 6ఎ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బుకింగ్ నిబంధనలు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల గడువు ముగిసిన తర్వాత మాత్రమే తదుపరి బుకింగ్ చేసుకోవాలని గ్యాస్ ఏజెన్సీలు స్పష్టం చేశాయని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న గ్యాస్ కొరత వార్తలు పూర్తిగా అవాస్తమని, గృహ అవసరాలకు మరియు విద్యా సంస్థలకు గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని, ప్రజలు ఎటువంటి వదంతులను నమ్మవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ ప్రకటన ద్వారా కోరారు.

# పదవి ముగిసినా నిరంతరం ప్రజాసేవ ఆగదు

**– 10వ వార్డు ప్రజల ఋణం తీర్చుకోలేనిది**

**– మాజీ కౌన్సిలింగ్ సర్వాన గీత**



**పలాస, మార్చి 18, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపల్ పాలకవర్గం కాల పరిమితి ముగిసిందని,తన పదవీకాలం ముగిసిన నిరంతరం ప్రజాసేవలో తాను ఉంటానని,పదవ వార్డు ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ శార్వాన గీత భావోద్వేద ప్రకటన చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ,ఐదేళ్లపాటు ప్రజలతో కలిసి నడిచిన తన సేవా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ,తనకు అన్ని విధాలుగా సహకరించిన వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనను కౌన్సిలర్‌గా గుర్తించి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన 10వ వార్డు ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానని పేర్కొన్నారు. మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ప్రజల మనిషిగా సేవలు అందించినట్లు తెలిపారు. నామినేషన్ ఘట్టం అనంతరం ఎన్నికలు జరగాల్సిన సమయంలో కరోనా మహమ్మారి కారణంగా ఎన్నికలు నిలిచిపోవడం, ప్రజల సేవలు కూడా ఆగిపోవడం వంటి పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పారు. అటువంటి క్లిష్ట సమయంలో నిరుపేదలకు స్వయంగా వంట చేసి ఇంటింటికి ఆహారం అందించిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పొందర వీధిలో స్వంత ఖర్చులతో కల్వర్టులు నిర్మించడం, జక్కర గుండం అభివృద్ధి చేయడం, మునిసిపల్ సాధారణ నిధులతో పలు ప్రాంతాల్లో పవర్ బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించడం వంటి పనులను చేపట్టామని అలాగే డెంకవీది ,.,పారసాంబ దళితవీధిలో పాడైపోయిన పాత బావులను పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు, దశాబ్దాలుగా ఉన్న రహదారి సమస్యలకు పరిష్కారం,పారసాంబ కోనేరు పూడిక తొలగింపు,స్నానాల రేవుల నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. హుద్ హుద్,తిత్లీ తుఫాన్ల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేసినట్లు వివరించారు. వార్డులో ఇల్లు లేని వారికి జగనన్న కాలనీలో ఇళ్లు కల్పించడం,నవరత్నాల పథకాలను అర్హులైన వారికి అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశామని తెలిపారు. తన వల్ల ఎవరికైనా ఇబ్బందులు కలిగితే పెద్ద మనసుతో క్షమించాలని వార్డు ప్రజలను కోరారు. ఇకపై పదవి లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. చివరిగా మరోసారి వార్డు ప్రజలకు,మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు కు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# చెంచు కళాకారుడు ఆవాల జగన్నాథంకు రాష్ట్ర ఉగాది పురస్కారం..



**నరసన్నపేట, మార్చి 18, మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలంలోని గుండివిల్లిపేట గ్రామానికి చెందిన చెంచుల గిరిజన కళాకారుడు ఆవల జగన్నాథంకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ఉగాది పురస్కారం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ అధికారులు తాజాగా విడుదల చేసిన పురస్కార గ్రహీతల జాబితాలో జగన్నాథం పేరు చోటు చేసుకోవడం స్థానికంగా ఆనందోత్సా హాలను నింపింది. సాధారణ కుటుంబంలో జన్మించిన జగన్నాథం చిన్ననాటి నుంచే గిరిజన సంప్రదాయ కళలపై ఆసక్తి పెంచుకున్నారు. ముఖ్యంగా చెంచుల జాతికి ప్రత్యేకమైన సాంప్రదాయ నృత్యాలను నేర్చుకుని, వాటిని తరతరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పండుగలు, జాతరలు, సామాజిక కార్యక్రమాల్లో తన కళను ప్రదర్శిస్తూ గిరిజన సంస్కృతిని నిలబెట్టడంలో ఆయన కృషి విశేషమైంది. జగన్నాథం మాట్లాడుతూ, “మన పెద్దలు చూపిన సంప్రదాయాలను కొనసాగించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ కళలు మాయమవకుండా ఉండాలంటే యువత కూడా ముందుకు రావాలి,” అని అన్నారు. తన కృషిని గుర్తించి ప్రభుత్వం పురస్కారం ప్రకటించడం తనకు ఎంతో గౌరవంగా ఉందని, ఇది తనకు మరింత ప్రేరణనిచ్చిందని తెలిపారుఈ పురస్కారం ద్వారా గిరిజన కళలకు ప్రాధాన్యత పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గుండివల్లిపేట గ్రామ ప్రజలు జగన్నాథంకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన సాధించిన ఈ గౌరవం తమ గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమరావతిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా జగన్నాథంకు ఈ పురస్కారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వ్యక్తులను ప్రభుత్వం సత్కరించనుంది

# అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి...

**శ్రీకాకుళం మార్చి 18 మేజర్ న్యూస్:** అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు సాగు భూమి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 24వ తేదీన ఇళ్లు,ఇళ్ళు స్థలాల కై రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను శ్రీకాకుళం క్రాంతి భవన్ లో ఆవిష్కరించారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కావస్తున్నా హామీలు అమలు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని, భూమి లేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేస్తానంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తరువాత వాటి ఊసే ఎత్తకపోవడం అన్యాయమని అన్నారు. డిమాండ్స్. 1. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి 2. ఇంటి నిర్మాణానికి 5 లక్షల



రూపాయల ఆర్థిక సాయం చేయాలి. 3. భూమిలేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేయాలి. 4. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలి. 5. భూమాఫియాని అరికట్టాలి. 6. అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలి.. 7. పట్టణాల్లో,గ్రామాల్లో,దళితవాడల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోన్న శ్రీనివాస్, బొత్స సంతోష్, సిపిఐ నాయకులు ఎష్ట్ర గోవిందరావు,అన్నాజీ, హరి, కృష్ణ

# దివ్యాంగులకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం

**– ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలు కూడా నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం– దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, మార్చి 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నేడు ప్రారంభమైన ‘దివ్యాంగ శక్తి’ పథకం ఎచ్చెర్ల నియోజకవర్గంలో సుభద్రపురం జంక్షన్ వద్ద జెండా ఊపి ఘనంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. తదుపరి బస్సు ను ఎచ్చెర్ల ఎంపీడీఓ ఆఫీస్ వరకు డ్రైవ్ చేసారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ పథకం ద్వారా దివ్యాంగ సోదర సోదరీమణులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అలాగే వారి సహాయకులకు 50% టిక్కెట్ రాయితీ కల్పించడం జరిగింది. మన నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. తదుపరి దివ్యాంగ సోదర సోదరీమణులతో కలిసి భోజనం చేసారు ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ పొగిరి సుగుణకరరావు,డాక్టర్ విశ్వక్సెన్, చౌదరి బాబ్జి, చౌదరి అవినాష్, అన్నెపు భువనేశ్వరావు, బెండు మల్లెశ్వరరావు,ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, గాలి రెడ్డి, పైడి నూకరాజు,వావిలాపల్లి రామకృష్ణ,సంపతరావు నాగేశ్వరరావు, సనపల రామారావు, పిసిని జగన్నాథం నాయుడు,లంక ప్రభాకర్,గురు అబ్బు, మండపాక కనకారావు,మజ్జి రామ్మూర్తి,అమూజూరు శివాజి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ భాను**



**రణస్థలం, మార్చి 18, మేజర్ న్యూస్:** రణస్థలం మండలం బండి పాలెం గ్రామంలో రైతులతో రైతున్నా మీ కోసం అనే కార్యక్రమం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం పంచాయతీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానుజీ నాయుడు పాల్గొన్నారు. ప్రతి ఒక్క రైతు అకౌంట్ లో జమ అయిందా లేదా రైతులను కనుకొని వీటితో పాటుగా మరో 5 ప్రధాన కార్యాచరణలు గూర్చి వివరించారు. 1. నీటి భద్రత 2. డిమాండ్ ఆధారిత పంటలు 3. అగ్రిటెక్ 4. ఫుడ్ ప్రోసెసింగ్ 5. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అనే కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.

## దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**–ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, మార్చి 18, మేజర్‌న్యూస్** :దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం బూర్జ ఎమ్మార్వో కార్యాలయం వద్ద 'దివ్య శక్తి'దివ్యంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారు. జండా ఊపి దివ్యాంగులతో కలిసి ఆమదాలవలస వరకు బస్సు ప్రయాణం చేశారు. బస్సులో సుమారు 120 మంది దివ్యాంగులకు రెండు బస్సుల్లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద వారిని సాధారణంగా ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేశారు. వారితో మాటామంతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరికీ ఇకపై ఆర్టీసీ బస్సుల్లో పూర్తి ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబడిందని, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని దివ్యంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాన్–స్టాప్, సప్తగిరి మరియు అంతర్రాష్ట్ర బస్సుల్లో గతంలో ఉన్న 50 శాతం రాయితీ యథాతథంగా కొనసాగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల మందికి పైగా దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుందన్నారు.గతంలో కేవలం 50 శాతం రాయితీ మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు పూర్తి ఉచిత ప్రయాణం కల్పించడం దివ్యాంగులకు పెద్ద ఉపశమనమన్నారు. ఇప్పటికే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచి వారి ఆత్మగౌరవాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టిదని గుర్తు చేశారు. దివ్యంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తూ వారిలో ఆత్మవిశ్వాసము నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం దివ్యాంగులకు దగ్గర ఉండి వడ్డించి వారితో సహ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, బోనెల అప్పారావు, నాగళ్ళ మురళీధర్, డి ఆర్ డి ఏ పిడి కిరణ్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ శర్మ, ఎంపీడీవో సిపాన రామ్మోహన్ రావు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సర్కార్ 'ఉగాది' వరాల జల్లు!

**– సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి**



**సారవకోట, మార్చి 18 ,మేజర్‌న్యూస్** :ఆంధ్రప్రదేశ్లో ఉగాది, రంజాన్ పండుగల వేళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు అద్భుతమైన కానుకలు ప్రకటించారని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ. 12.76 లక్షల మంది దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలులోకి తేవడంతో పాటు, నిరుద్యోగ యువత కోసం 10 వేల పోస్టులతో భారీ జాబ్ క్యాలెండర్ను, ఏటా డీఎస్సీ ద్వారా 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు, పోలవరం నిర్వాసితులకు ఉగాది కానుకగా రూ. 250 కోట్ల పరిహారం విడుదల చేయడమే కాకుండా, రంజాన్ పండుగ వేళ ఇమామ్లు, మౌజన్ల వేతనాలు రూ.45 కోట్లను కేవలం 20 గంటల వ్యవధిలోనే నేరుగా వారి ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ఏపీలో అసలైన పండుగ వాతావరణం నింపిందని ఈ సందర్భంగా కూటమిప్రభుత్వ పాలనపై ప్రశంసలు కురిపించిన సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.

## మహిళల గౌరవానికి భంగం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– మహిళా భద్రతను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం**

**– మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.**




**పాతపట్నం , మార్చి 18, మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో మహిళల భద్రత నేడు ప్రశ్నార్థకంగా మారిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆందోళన వ్యక్తం చేశారు. బి.ఆర్. నాయుడు ఉదంతం మరియు రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న వరుస దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఈ టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిపాటిగా మారిందన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో మహిళా పక్షపాత పాలన సాగిందని గుర్తు చేశారు. మహిళల రక్షణ కోసం దేశానికే ఆదర్శంగా నిలిచేలా దిశ యంత్రాంగాన్ని తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. నాడు మహిళల జోలికి రావాలంటేనే నేరగాళ్లు భయపడే పరిస్థితి ఉండేదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలిచామని పేర్కొన్నారు. ఏదైనా చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేసేదన్నారు. నేడు టీడీపీ కూటమి ప్రభుత్వంలో పరిస్థితి దారుణంగా మారింది. మహిళలపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. అధికార పార్టీ నేతలే మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తుంటే, సామాన్య మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. బి.ఆర్. నాయుడు విషయంలో జరిగిన పరిణామాలు ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు.మహిళా శక్తిని తక్కువ అంచనా వేస్తే తగిన బుద్ధి చెబుతాం. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఎవరు వ్యవహరించినా వైఎస్ఆర్సీపీ చూస్తూ ఊరుకోదు. తక్షణమే దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.

## బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీలకు సచివాలయ సిబ్బందికి మధ్య ముఖాముఖి చర్చ.



హిరమండలం మార్చి 18 మేజర్ న్యూస్: హిరమండలానికి చెందిన మహాలక్ష్మి పురం సచివాలయ పరిధిలోని లోకొండ గ్రామంలో.. బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహకారంతో.. గిరిజనులకు సచివాలయ సిబ్బందికి మధ్య ముఖాముఖి చర్చ నిర్వహించారని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జేవి రమణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన గిరిజనులకు, సచివాలయ సిబ్బందికి మధ్య పరస్పర అవగాహన రావడంతో పాటు గిరిజనులు వారి సమస్యలు వారే స్వయంగా పరిష్కరించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు, వివిధ ప్రభుత్వ పథకాలు, బాలల హక్కులు, విద్య మొదలగు విషయాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుద్దిగాం రాము, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మండల మహిళా సమాఖ్య సభ్యురాలు బి జయలక్ష్మి, 47 మంది గిరిజన గ్రామస్తులు, మహిళలు, బ్రెడ్స్ క్లస్టర్ కోఆర్డినేటర్ లు ధర్మారావు, సంజీవ్ పాల్గొన్నారు

## 8 సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**మెలియాపుట్టి. మార్చి 18. మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి లో టిడిపి నాయకుడు ఎరుసు శ్రీనివాసరెడ్డి తన స్వంత నిధులతో గ్రామంలో ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బెంచీలు బుధవారం ఏర్పాటు చేశారు. మెలియాపుట్టి శివాలయం ,ఎంపీడీవో, తాసిల్దార్ , పోలీస్ స్టేషన్ , పొందలి వీధి తదితర వీధులలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలు మేరకు తన తల్లిదండ్రులు ఎరుసు అప్పారావు, అమ్మయమ్మ జ్ఞాపకార్థం ఈ బెంచీలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయనతోపాటు ఏరుసు కృష్ణారెడ్డి, మాడుగుల రామారావు, మాడుగుల భానుజీరావు, రమణ, తదితరులు ఉన్నారు .

## 23 న ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన విజయవంతం చేయండి



**మెలియాపుట్టి. మార్చి 18. మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి లో ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి పర్యటిస్తారని గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు సోమవారం మెలియాపుట్టిలో గిరిజన నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మెలియాపుట్టి లక్ష్మీ కళ్యాణం మండపంలో ఆదివాసీల ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ )ఎస్టీ కమిషన్ చైర్మన్ సమక్షంలో జిల్లా అధికారులతో నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశానికి గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించబడుతుంది అన్నారు. ఆదివాసీ ప్రాంతాలకు విరుద్ధంగా ఏర్పడిన గ్రానైట్ క్వారీల వల్ల వివిధ రకాల కాలుష్యంతో ఆదివాసీలకు కిడ్నీ, గర్భాశయ సమస్యలతో అనారోగ్య పాలవుతూ మరణిస్తున్నారని అన్నారు. ఆదివాసీల కోసం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 3.1/70 చట్టం, బ్లాక్ లాక్ పోస్టులు భర్తీ, షెడ్యూల్ ఏరియాలో ప్రత్యేక డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకం, సబ్ ప్లాన్ నిధులు కేటాయింపు మొదలైనవి నిర్వీర్యం చేసి ఆదివాసీల హక్కుల కాలరాస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేయబడిన ఐటీడీఏ పాలనా వ్యవస్థ తీరు అస్తవస్థంగా ఉందని అన్నారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఆదివాసీలో విజ్ఞాపన పత్రాలు అందించి ,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీను, జడ్పిటిసి. గూడ ఎండయ్య, మాజీ ఎంపీపీ బైరసింగ లక్ష్మీనారాయణ, సిహెచ్ లక్ష్మీనారాయణ ,రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నార

## మండల ప్రజలకు 'మంచాల కేశవరావు' ఉగాది శుభాకాంక్షలు



**కోటబొమ్మాలి, మార్చి 18 ,ప్రభాతవార్త:** తెలుగు నూతనసంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి పరిధి మంచాలపేట గ్రామానికి చెందిన టీడీపీ యువజన నేత మంచాల కేశవరావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో తీసుకురావాలని, కార్మిక, కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ సంవత్సరం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు పడి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించే సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని, అలాగే గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఉగాది పండగ షడ్రుచుల సమ్మేళనం. ఉగాది పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలన్నారు. అతి ముఖ్యంగా కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుల నేతృత్వంలో కోటబొమ్మాలి మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు సమిష్టిగా కృషి చేస్తారని కేశవరావు ఆకాంక్షించారు.

## ప్రైవేటు పాఠశాల హెచ్ఎం లతో ఎంఈఓ సమావేశం..



నరసన్నపేట మార్చి 18 మేజర్‌న్యూస్:నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు బుధవారం ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఒక్కపూట తరగతులను మాత్రమే నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు ఆన్లైన్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## శ్రీ జ్ఞాన జ్యోతి లో ఉగాది సంబరాలు..



నరసన్నపేట మార్చి 18 మేజర్‌న్యూస్:నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహించారు. ఉగాది పర్వదిన విశిష్టతను తెలియజేస్తూ, విద్యార్థులకు తెలుగు శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ తెలుగుదనం ఉట్టిపడేటట్టు విశేష వస్త్రధారణతో ఆకర్షణగా నిలిచారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి విద్యార్థులు అందరికి పంచిపెట్టారు. జీవితం సుఖదుఃఖాల మేళ వింపుతో ముందుకు సాగుతుందని ఉగాది పచ్చడిలోని రుచులు ఈ విశిష్టతను మనకు తెలియజేస్తాయని, తెలుగు సంవత్సరాదిని జరుపుకోవడం మనందరి సాంప్రదాయమని యాజమాన్య ప్రతినిధులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, పాగోటి లక్ష్మీ,తర్ర సత్యనారాయణ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలతో రైతులకు మేలు



మెలియాపుట్టి. మార్చి 18. మేజర్‌న్యూస్:రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతుల అభివృద్ధి చేయుట కొరకు కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలు ప్రవేశపెట్టిందని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, మాజీ గ్రామ సర్పంచ్ బూర్ల లలిత కుమారి అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఆమె అధికారులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలు వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకము ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 6000 రూపాయలు జమ చేసిందన్నారు. రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు తో నూతన యాజమాన్య పద్ధతులతో రైతులు పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమములో బి ఏ ఏ త్రినాథ్, వీఆర్వో సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ రుషికేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పలాస నియోజకవర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



పలాస, మార్చి 18, మేజర్‌న్యూస్:ఉగాది పర్వదినం మన తెలుగు వారికి ప్రీతిపాత్రమైన పండుగ అని పలాస నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.వసంతం లోకి అడుగు పెడుతూనే ఉగాదిని కూడా మోసుకు రావడం విశిష్ట దాయకం, ఉగాది తోనే మనకు కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది,ఉగాది మన తెలుగువారికి తొలి పండుగ అయిందన్నారు.సంక్రాంతి నాటికి పంట చేతికి వస్తే,ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయని,మన పండుగలన్నీ ప్రకృతితో పెనవేసుకున్నవే కావడం వల్ల అది అంతా శోభయమానంగా వెల్లి విరుస్తుందన్నారు.ఈ ఏడాది నియోజకవర్గం ప్రజలందరికీ శుభాలు,రైతులు కోసం సమృద్ధిగా వర్షాలు పడి,పంటలు బాగా పండాలని,ఈ ఉగాది పండుగ అందరికీ అష్టైశ్వర్యాలు,భోగభాగ్యాలు ఆ భగవంతుడు మెండుగా ప్రసాదించాలని కోరారు.ఈ ఉగాది పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే శిరీష ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పనితీరును మెచ్చుకున్న లోకేష్ బాబు

– మంత్రి లోకేష్ బాబు ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 18, మేజర్‌న్యూస్ :అమరావతి రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు యువనాయకుడు నారా లోకేష్ బాబు ను ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి నారా లోకేష్ బాబు కి వివరించిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ వివరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కేడర్ ను సమన్వయం చేసుకుంటూ పనిచేయడమే కాకుండా, నియోజకవర్గం సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావించిన తీరుపై ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ని అభినందించిన అభినందించారు. ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం గా, ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై లోకేష్ బాబు సానుకూలంగా స్పందించారు.

### మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా ఆర్డీవో వివి రమణ బాధ్యతలు



నర్సీపట్నం మార్చి 18 మేజర్ న్యూస్:నర్సీపట్నం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా ఆర్డీవో వి.వి.రమణ బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మంగళవారం తో మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషలాఫీసర్ గా నియమించిందని కమిషనర్ సురేంద్ర తెలిపారు. బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన స్పెషల్ ఆఫీసర్ నుమున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో వివి రమణ తెలిపారు.

## 463 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు




కోటబొమ్మాళి, మార్చి 18, మేజర్‌న్యూస్:జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చౌదరి కొత్తూరు, రామయ్యపేట, పొన్నానపేట, మెండపేట, పులిబంద, రాయిపాడు, కొప్పలపేట, బంజీరుపేట గ్రామాలలో 463 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈ టీకాలు చల్లని వేళలో మాత్రమే చేయాలి.ఉదయం 6.00నుండి 9.30గంటల వరకు పశు వైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలి, 3 నెలలు దాటిన పశువులు అన్నింటికి టీకాలు వేయాలి, చూడు పశువులకు కూడా చేయవచ్చు. నిండు చూడు పశువులకు వేయకూడదన్నారు. గాలికుంటు వ్యాధి లక్షణాలు :- తీవ్రమైన జ్వరం వచ్చి 104-106 డిగ్రీలు ఉంటుందని, నోటి నుండి తీగల మాదిరి చొంగ కారడం, నోటిలో, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం, తిండి మందగించి నీరసించడం, చిన్న ఎండకు రొప్పడం, చుడి పశువులు ఈసుకుపోవటం, ఎద్దులో పని సామర్థ్యం తగ్గటం జరుగుతుందని, ఈ వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పాల ఉత్పత్తి తగ్గి, ఎగుమతులు తగ్గి, రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, కావున పశు వులకు టీకాలు వేయించుకుని పశువుల ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి ఎం. ప్రజ్ఞ, పశువైద్య సహాయకులు డి. శ్రీను, ఎస్. రామణమూర్తి, సీహెచ్ బాస్కరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన బోయిన




కోటబొమ్మాళి, మర్చి 18, మేజర్ న్యూస్: స్థానిక ఎన్టీఆర్ భవనం వద్ద దివ్యాంగ శక్తి పథకం రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిసెంబర్ 2025న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుప్పిలి ఫణీంద్ర కుమార్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు వెల మల విజయలక్ష్మి, టిడిపి నాయకులు బోయిన రమేష్, వెలమల కామేశ్వరరావు. పాగోటి ముత్తురాజు, పూజారి శైలజ, కర్రి అప్పారావు, దేవాది సింహాద్రమ్మ, సాసుమంతు అనందరావు, తదితర తెలుగు దేశం పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశాలకు మార్చి 31 చివరి తేదీ



**మునగపాక మార్చి 18 మేజర్‌న్యూస్** : మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో అప్లికేషన్ కు ఈనెల మార్చి 31వ తేదీ ఎవరి తేదీ అని ప్రిన్సిపాల్ పి పి ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు, ఎంట్రన్స్ ఎగ్జామ్ తేదీ 12-04-2026 తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పా టిపల్లి ఆదర్శ పాఠశాలలో ఎంట్రన్స్ ఎగ్జామ్ జరుగుతుందని, విద్యార్థుల త్వరగా ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ పి పి ఎస్ శ్రీ లక్ష్మీ తెలిపారు

# రైతులు సంక్షేమానికి పెద్ద పేట

**- ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**

**రావికమతం, మార్చి 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా



ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో వమ్మవరం గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల కరపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, సకాలంలో రైతులకు ఎరువులు, రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు., మాజీ ఎంపిటిసి బంటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది కానుక

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**



**పలాస, మార్చి 28, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉగాది కానుక గా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ సందర్భంగా పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో బుధవారం ఎమ్మెల్యే శిరీష దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని నేటినుంచి అమలు చేసిందని తెలిపారు. ఇప్పటికే మహిళా శక్తి పథకం ద్వారా... దివ్యాంగ మహిళలు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్నారని, నేటి నుంచి 40 శాతం అంగవైకల్యం కలిగిన పురుషులు కూడా ఉచిత బస్సు ప్రయాణానికి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాయుడు, ఆర్డీవో అప్పలరాజు, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపీడీవోలు వసంత కుమార్, వెంకటరమణ, రమేష్ నాయుడు, పట్టణ టిడిపి కార్యదర్శి, అధ్యక్షులు సప్ప నవీన్, బడ్డ నాగరాజు, లొడగల కామేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, జోగ మల్లి, డొక్కరి శంకర్, మల్లిపెద్ది చిన్ని, గురిటి సూర్యనారాయణ, గాలి

# శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఫైజర్ ఉచిత కంటి వైద్య సేవలు

**పరవాడ , మార్చి 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, పెదముషిడివాడలో బహుళజాతి ఔషధ మరియు జీవసాంకేతిక సంస్థ ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సిఎస్ఆర్ కార్యక్రమం (సామాజిక బాధ్యత కార్యక్రమం)లో భాగంగా శంకర్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వైద్య శిబిరం యొక్క ముఖ్యాంశాలు: ఈ శిబిరానికి సమీప గ్రామాల నుండి 523 మంది ఔట్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 380 కళ్లద్దాలు అవసరం కాగా 342 మందికి 0 కళ్లద్దాలు అక్కడికక్కడే అందజేశారు. మిగతా 38 మందికి కళ్లద్దాలు త్వరలో అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. శస్త్రచికిత్సలు ఇతర చికిత్సల కోసం 55 మంది రోగులను గుర్తించారు. 174మంది రోగులకు మందులు అందజేశారు. ముందుగా వైద్య శిబిరాన్ని ఫైజర్ విశాఖపట్నం యూనిట్ అధిపతి రవి చందర్ కట్ట ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫైజర్ కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ అధిపతి రవి కిరణ్ , తయారీ విభాగం అధిపతి విజయ మహాజన్ , ఐటీ విభాగం అధిపతి సత్‌జీత్ సింగ్, ఆర్థిక విభాగం అధిపతి రాజేష్ రావూరి, ప్రజా సంబంధాలు సి ఎస్ ఆర్ అధిపతి ఎం.వి. రామరాజు, ఈహెచ్ఎస్ అధిపతి అరవింద్ జయరామన్, శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు డీజీఎం పిఆర్. కె. బంగారు రాజు , అవుట్ రీచ్ సీనియర్ మేనేజర్ ఎన్. అప్పల రాజు , శంకర్ ఫౌండేషన్కు చెందిన డాక్టర్ వై. లక్ష్మి , డాక్టర్ ఎం. ప్రవళిక రోగులకు స్క్రీనింగ్లు నిర్వహించారు. అరుణ్ కుమార్, ఈశ్వర్ రావు (సీనియర్ మేనేజర్




రాము (మేనేజర్ -- ఆప్టికల్ మేనేజ్మెంట్), రతన్ రాజు (మేనేజర్ -- ఆప్టోమెట్రీ విభాగం), శృతి (సీఆర్) నేతృత్వంలోని ఉద్యోగులు పారామెడికల్ సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన రోగులు, స్థానిక నేతలు, తదితరులు పాలుగొన్నారు. ఈ సందర్భంగా రవి చందర్ మాట్లాడుతూ, శంకర్ ఫౌండేషన్తో భాగస్వామ్యం కావడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించడంలో దాని నిబద్ధతను ప్రశంసించారు. మరింత మంది రోగులకు ప్రయోజనం చేకూర్చేందుకు భవిష్యత్తులో కూడా ఈ అనుబంధాన్ని కొనసాగించాలనే ఫైజర్ ఉద్దేశాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఫైజర్ అధికారులు కూడా శిబిర సౌకర్యాలను సందర్శించి, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు శంకర్ ఫౌండేషన్ను అభినందించారు.

# నవోదయలో ఆల్ ఇండియా టాప్-10లో శ్రీభవాని విద్యార్థి

**- చదువుల్లోనే కాదు... సైనిక్ స్కూల్‌లోనూ సీటు సాధించిన ఇలేష్**

**- గురువుల మార్గదర్శకంతో ప్రతిభా శిఖరాలకు శ్రీభవాని విద్యానికేతన్**

**అచ్చుతాపురం మార్చ్ 18మేజర్ న్యూస్:** అచ్యుతాపురం ప్రతిభకు పట్టుదల జత కలిస్తే ఎలాంటి విజయాలైనా సాధ్యమనే దానికి నిదర్శనంగా అచ్యుతాపురం శ్రీభవాని విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి చెంగారి ఇలేష్ నిలిచాడు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశవ్యాప్తంగా 10వ ర్యాంక్ సాధించడం విశేషం. మొత్తం 97.50 మార్కులు సాధించి నవోదయలో సీటు పొందడం ద్వారా పాఠశాలకు కీర్తి తెచ్చాడు. ఇదే కాకుండా, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించి సీటు పొందడం అతని ప్రతిభను మరోసారి రుజువు చేసింది. చిన్న వయస్సులోనే ఇలాంటి ద్విగుణిత విజయాలు సాధించడం అరుదైన విషయం అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. శ్రీభవాని విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలోనూ రాణిస్తూ సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నారని యాజమాన్యం తెలిపింది. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన



బోధన, క్రమశిక్షణ, ప్రత్యేక శిక్షణ విధానాలే ఈ విజయాలకు మూలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు మూర్తి ప్రసాద్, కరస్పాండెంట్ సంతోష్ కుమార్, డైరెక్టర్ శ్రీలత అభినందించారు. విద్యార్థికి శిక్షణ అందించిన ఉపాధ్యాయులు కె.ఎన్.వి. లక్ష్మి, సంతోష్ కుమారి, స్వర్ణలతలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. పాఠశాల సమర్థమైన బోధన, నిరంతర మార్గనిర్దేశంతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థి ఇలేష్ సాధించిన ఈ ఘనతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# దేవరాపల్లిలో ఘనంగా నూకాలమ్మ పండగ



**దేవరాపల్లి, మార్చి 18, మేజర్‌న్యూస్** : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామంలోని స్థానిక ఎస్టి (మోడల్) కాలనీలో కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ నూకాలమ్మ తల్లి పండగ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. అమ్మవారికి భక్తులు పసుపు, కుంకాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. పండుగ మహోత్సవంలో భాగంగా అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. అమ్మవారిని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండగ సందర్భంగా రాత్రి ఏర్పాటుచేసిన రేలారే రేలా కార్యక్రమం అందరిని అలరించింది . ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి మురళీకృష్ణ , వార్డు సభ్యులు దీవి శంకరరావు, కొల్లి ఈశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కె. జ్యోలా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లు అబద్ధం, బండారు అప్పలనాయుడు, గవిరెడ్డి సింహ, సబ్బవరపు శంకర్, సబ్బవరపు మాలిబాబు, కొల్లి సురేష్, వంజంగి సూర్యనారాయణ, సత్తిబాబు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్

**కోటబొమ్మాళి, మర్చి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని చీపుర్లపాడు గ్రామానికి చెందిన నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్ చేసినట్టు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో చీపుర్లపాడుకు చెందిన నలుగురు వ్యక్తులను పట్టుకొనుటకు వెళ్లగా, పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ దాడిలో వ్యక్తుల వద్ద నుంచి రూ. 5820 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**కోటబొమ్మాళి, మర్చి 18, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 9 పశువులను పశువులను స్థానిక ఎస్ఐ వి సత్యన్నారాయణ పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం కన్నెవలస జాతీయ రహదారిపై తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా 9 పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి మినీ వ్యాను ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఘనంగా నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలు

– రెండో రోజు భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**అనకాపల్లి, మార్చి 18, మేజర్‌న్యూస్:** శ్రీ నూకాంబికా అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలు పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతూ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల రెండో రోజు కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించబడాయి. మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. అందులో భాగంగా పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ మైదానంలో బుధవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమాన్ని ముందుగా లయన్స్ క్లబ్ సభ్యులు డా. ఎం. రాకేష్, జి.ఎన్.వి.డి. రత్నజీ, డిపీటీఓ ప్రవీణ్, ఈనాడు భాను, ఏపీడ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్, పూడి పరదేశి నాయుడు, కరణం శ్రీనివాసరావు, ఆళ్ళ శ్రీను పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమాన్నిఅనకాపల్లి అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని వారిచే ఏడుకొండల వేంకటేశుడు సంగీత ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విశాఖపట్నానికి చెందిన శ్రీ సాయి నాట్య భారతి అకాడమీ వారు కూచిపూడి నృత్య ప్రదర్శనతో కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకాంబికా దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ ధర్మకర్తలు, లయన్స్ క్లబ్ సభ్యులు డా. ఎం. రాకేష్, జి.ఎన్.వి.డి. రత్నజీ తదితరులు పాల్గొన్నారు.

## మోసయ్యపేటలో ఘనంగా నూకాలమ్మ పండుగ



**అచ్యుతాపురం మార్చ్ 18 మేజర్ న్యూస్.:**కొత్త అమావాస్య పర్వదినం సందర్భంగా మండలంలో నూకాలమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మోసయ్యపేట గ్రామంలో గల నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిరాజు, చొప్పా తాతారావు, పడాల అప్పలరాజు, రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్లలో ఘనంగా నూకాలమ్మ పండుగ



**అచ్చుతాపురం మార్చ్ 18 మేజర్‌న్యూస్:**కొండకర్ల లో కొత్త అమావాస్య పర్వదినంసందర్భంగా మండలంలో నూకాలమ్మ అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొండాకర్ల గ్రామంలో గల నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ పర్వదినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న చీమలపల్లి సర్పంచ్ మరియు ఎలమంచి నియోజక యువజన అధ్యక్షులు సియాద్రి బుజ్జి కొండకర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు బోదుపు సుధాకర్ చోడిపల్లి గొల్లపాలెం గ్రామ యువ నాయకులు తప్ప దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ధర్మకర్త అడపా సూర్యనారాయణ, దాసరి నర్సింగరావు కోరుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెల పాలెం లో ఘనంగా నూకాలమ్మ పండుగ



**పరవాడ, మార్చి 18, మేజర్‌న్యూస్:** వెన్నెల పాలెం గ్రామ దేవత నూకాలమ్మ వారి పండుగ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పండుగ సందర్భంగా జనసేన పార్టీ మండల ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ ,జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగుడు రామ గోవింద్ ,మండల టిడిపి నాయకులు అబి నాయుడు తదితరులు అమ్మవారి దర్శనానంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ పైలా దంపతులు



**పరవాడ ,మార్చి 18, మేజర్‌న్యూస్:**గ్రామంలో వేంచేసి ఉన్న భక్తుల కొంగుబంగారం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన పరవాడ మండలం ఎంపీపీ దంపతులు పైలా వెంకట పద్మ లక్ష్మి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు పైలా శ్రీనివాసరావు,పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ పైలా అప్పారావు దంపతులు,ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, వర్రీ హరి, పైలా పైడంనాయుడు, చీపురుపల్లి శ్రీను,గండి వాసు తదితరులు...ఈ సందర్భంగా ఎంపీపీ పైలా మాట్లడుతూ అమ్మవారి చల్లని చూపు ఈ గ్రామ ప్రజలమీద మరియు ఈ ప్రాంతం మీద ఉండాలని అందరికీ మంచి జరగాలని ప్రార్ధించినట్లు తెలిపారు.

## పరవాడలో అన్నదాన సమారాధన ప్రారంభించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు



**పరవాడ, మార్చి 18, మేజర్‌న్యూస్:**కొత్త అమావాస్య సందర్భంగా పరవాడ గ్రామంలో నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఒ మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి .పరవాడ గ్రామంలో వేంచేసి ఉన్న భక్తుల కొంగుబంగారం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ,అనంతరం భక్తులకు అన్నప్రసాదన ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో పరవాడ గ్రామ సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు, పైలా సన్యాసి రావు మాస్టర్,ఆలయ కమిటీ సభ్యులు గొరుపుటి రమణ,పైలా బుజ్జి మరియు పైలా చిన ఆక్కు నాయుడు,గోరుపోటి వెంకటరావు, అనిమిరెడ్డి శ్రీను, కుంద్రపు సోమినాయుడు,బండారు సింహాచలం నాయుడు ,పోతల శ్రీధర్, చుక్క మురళీ, వర్రి చంద్రశేఖర్, గండి మహేష్ ఒ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునిశెట్టి రమణ



**అచ్చుతాపురం మార్చ్ 18 మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ వనరులు, గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు మరియు అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారిని మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ మర్యాదపూర్వకంగా కలిశారు

## భీమిలి లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ మహోత్సవం

**– నూకాలమ్మ జాతరలో అవంతి ప్రత్యేక పూజలు– వైభవంగా భీమిలిమత్స్యకారుల ఇలవేల్పు జాతర**

**భీమిలి, మార్చి 18, మేజర్ న్యూస్:**భీమిలి లో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న అవంతికి ఆలయ కమిటీ సభ్యులు, భీమిలి నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా



నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.అమ్మవారి ఆశీస్సులతో భీమిలి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తాను వేడుకున్నట్లు అవంతి తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం అక్కడికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలతో ఆయన కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అమ్మ వారి ఆశిస్సులతో రాజకీయం గా ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అగ్రహారంలో కోడిపందాలపై పోలీసులు దాడి-

ఇద్దరు వ్యక్తులు, రెండు కోళ్లు, 600 నగదు స్వాధీనం

**అనకాపల్లి, మార్చి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని సీహెచ్‌ఎన్ అగ్రహారం గ్రామంలో చట్టవిరుద్ధంగా కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది దాడులు నిర్వహించారని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు, రెండు కోళ్లు, రూ.600 నగదు స్వాధీన పడుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అలాగే శంకరం గ్రామంలో మునసా గోవిందరాజులు(36) మంగళవారం రాత్రి పొలంలో గడ్డి కోస్తుండగా పాము కాటు వేసిందని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, భార్య వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# దివ్యాంగశక్తి పథకం ప్రారంభం

**- దివ్యాంగుల్లో ఆనందం**



**అరకులోయ, మార్చి 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర దివ్యాంగ శక్తి పథకాన్ని అత్యంత ఉత్సాహంగా బుధవారం ప్రారంభం ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి చెట్టి.చిరంజీవి,బిజెపి నాయకుడు స్వాభి.రామ్ చందర్,ఆర్టీసీ అధికారులు, దివ్యాంగులతో కలిసి పచ్చ జెండా ఊపి ఈ పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం బస్సులో దివ్యాంగులతో కలిసి చైర్మన్ కొద్ది దూరం ప్రయాణించి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి.దొన్నుదొర మాట్లాడుతూ దివ్యాంగ శక్తి పథకం అమలుతో దివ్యాంగుల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. దివ్యాంగ శక్తి పథకం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కానప్పటికీ దివ్యాంగులకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. దివ్యాంగుల సాధికారతకు, వారి భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ డి సి నీలకంఠం,స్థానిక తహసీల్దారు కుమారస్వామి, స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి.శంకర రావు,ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లోకోయి. మహదేవ్,మాజీ పార్టీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,మాజీ ఎంపీటీసీ కుమార్,టిడిపి పార్టీ నాయకులు కిల్లో.శ్యాం, చందు పాడి,వెంకట్, నాగరాజు,మోహన్ దాసు, లక్ష్మీకాంత్, పాంగి. రాజు, జనసేన పార్టీ నాయకులు సమర్ధి నరేష్ ,జనసేన పార్టీ వీర మహిళ దామరసింగ్ దివ్య,బి జె పి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా యువకుడి మృతి



**అరకులోయ, మార్చి 18, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం, పెదలబుడు మేజర్ పంచాయతీ,రవ్వలగుడ గ్రామ సమీపంలోని రైలు పట్టాలపై అనుమానాస్పద స్థితిలో ఓ గిరిజన యువకుడు మృతి చెందాడు.కూలి పనులు చేసుకుని జీవించే ఈ యువకుడి మృతిపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మృతుడి తండ్రి కిల్లో.చిరంజీవి విలేకరులకు అందించిన వివరాల ప్రకారం అరకులోయ పట్టణానికి ఆనుకుని ఉన్న పి టి జి కాలనీలో నివాసం ఉంటున్న తన కుమారుడు కిల్లో.శివ వరప్రసాద్(16) రవ్వలగుడలోని ఓ ప్రైవేటు బేకరీలో పనులు చేస్తూ జీవిస్తున్నాడు.ఈ నెల17వ తేదీ మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో ఫోను చేసి భోజనానికి రమ్మని చెప్పామని,అయితే అరకులోయలో ఉన్నట్టు తమతో చెప్పిన తన కుమారుడికి ఆ తరువాత ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు.ఈ నెల 18వ తేదీ బుధవారం ఉదయం రైలు పట్టాలపై తన కుమారుడు మృతి చెంది ఉన్నట్టు తెలుసుకొని బోరున విలపించినట్టు మృతుడి తండ్రి విలేకరుల వద్ద వాపోయాడు.మృతి చెందిన తన కుమారుడి శరీరభాగాలపై ఎటువంటి గాయాలు లేవని,దీంతో ఈ మరణ సంఘటనపై పలు అనుమానాలకు దారితీస్తోందని ఆయన చెప్పారు.ఈ సంఘటనపై ఆర్పీఎఫ్ ఏ ఎస్ ఐ పి.ఎస్. రావు మాట్లాడుతూ ఓ యువకుడు రైలు పట్టాలపై మరణించడం వాస్తవమేనని ధృవీకరించారు.అయితే యువకుడికి గుర్తుతెలియని రైలు ఢీకొని ఉండవచ్చన్నారు. విజయనగరం జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ వి.ఎస్.మూర్తి ఆధ్వర్యంలో క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. రైలు పట్టాలపై పడి ఉన్న యువకుడు కిల్లో.శివ వరప్రసాద్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా..

**- కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట**



**మధురవాడ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ ఆర్టీసీ డిపోలో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు కార్డులు పంపిణీ చేసి, వారితో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ.. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం -2 తదితర అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖను ఐటీ - టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడం ద్వారా వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి శివాజీ, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, వాంద్రసి అప్పలరాజు, లొడగల అప్పారావు, అచ్యుతరావు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, నాగోతి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలల భద్రత పరిరక్షణకే పోలీసు వ్యవస్థ..

**: ఎస్ ఐ సురేష్**



**డుంబ్రిగుడ, మార్చి 18, మేజర్‌న్యూస్:** సమాజంలో మహిళల భద్రత, బాల, బాలికల పరిరక్షణకే పోలీసు వ్యవస్థ కట్టుబడి ఉందని ఎస్సై సురేష్ అన్నారు మండలంలోని నందివలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, సేటు నో డ్రగ్స్ పై విద్యార్థినిలతో అవగాహన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ మెలిగి ఉన్నత చదువులకు ఆస్కారం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన ఆకాంక్షించారు ఆ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాపరాయి జలవిహారిలో ఉపాధిని కల్పించండి..

**డుంబ్రిగుడ, మార్చి 18, మేజర్‌న్యూస్:** పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో స్థానికులకు ఉపాధిని కల్పించాలని చాపరాయి జలవిహారి అభివృద్ధి సొసైటీ కోశాధికారి అరుణ్ రాజ్ డిమాండ్ చేశారు. పోతంగి పంచాయతీ ద్వారా చాపరాయి జలవిహారికి స్థానికుల ద్వారా నిర్వాహణ కొనసాగేదన్నారు 2023లో ఎకో టూరిజం ద్వారా ఐటీడీఏ చొరవ తీసుకుని అభివృద్ధి చేసిందన్నారు. 10 మంది నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు సర్పంచ్ నేతృత్వాన పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందన్నారు. 10మందితో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. వీరిలో అప్పట్లో 5గురికి ఉపాధి కల్పించి మిగిలిన వారికి మొండి చూపడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సర్పంచ్, మాజీ ఎంపీపీ పాడేరు ఐటీడీఏ అధికారుల ద్వారా తీర్మాణంలో లేని వ్యక్తులను తీసుకోవడం విచాకరమన్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో స్పందించి చాపరాయి జలవిహారిలో ఉపాధి కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యుత్ సౌకర్యం పునరుద్ధరణ



**డుంబ్రిగుడ, మార్చి 18, మేజర్‌న్యూస్:** మండలంలో కంద్రం పంచాయితీ జాంకర గూడ గ్రామం నుంచి కురిడి పంచాయితీ గిడ్డిగూడ వరకు విద్యుత్ వైర్లను కొత్తగా ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యంను పునరుద్ధరించినట్లు స్థానిక ఖండ్రం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కే హరి తెలిపారు. మంగళవారం జాకరగూడలో సందర్శించి కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రెండు గ్రామాలకు గత 15 ఏళ్ల క్రితం విద్యుత్ సౌకర్యం కల్పించిన విద్యుత్ వైర్లను కొంతమంది దుండగులు దొంగిలించారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ , ఐటిడీ పీఓకు విద్యుత్ వైర్లను అమర్చి పునరుద్ధరించాలని ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ పోలమాంబ జాతరకు గోడపత్రిక ఆవిష్కరణ

**- టిడిపి పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి**



**ఆరిలోవ, మార్చి , 18 మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువైవున్న గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు ఈ నెల 21 అమ్మవారి రాట మహోత్సవం తో మొదలుకొని 27 నుండి 31 వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు, ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆహ్వానం మేరకు టిడిపి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జాతర మహోత్సవముల గోడ పత్రికను ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 గ్రామాల ఆరాధ్య దైవము, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత పండుగను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తారని ఈ ఏడాది అంతకన్నా వైభవంగా జరిపించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అదేవిధంగా ఈసారి పెదగదిలి, సంజయ్ గాంధీ కాలనీ గ్రామాలు కలుపుకొని పెద్ద ఎత్తున జాతర నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు, ప్రధాన కార్యదర్శి కెర్రు తాతారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే జాతర మహోత్సవములు ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిపించాలని మాట్లాడారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వాలంటరీలను నియమిస్తామని అన్నారు భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని 2024 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు అప్పగించినట్లు మంత్రి తెలిపారు. జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు కాగా, 2025 జనవరిలో శంకుస్థాపన అనంతరం ప్రస్తుతం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. జోన్ కార్యకలాపాల ప్రారంభానికి వీఎంఆర్‌డీఏ 'ది డెక్' భవనం సిద్ధంగా ఉందని, తాత్కాలికంగా అక్కడి నుంచే పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జనరల్ మేనేజర్ సహా కీలక అధికారుల నియామకం పూర్తయినట్లు వెల్లడించారు. రైల్వే అభివృద్ధిపై మాట్లాడుతూ, 2009--14 మధ్య ఏటా రూ.886 కోట్లు మాత్రమే కేటాయింపులు ఉండగా, 2025-26లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,417 కోట్ల రికార్డు స్థాయి కేటాయింపులు జరిగాయని తెలిపారు. ట్రాక్ నిర్మాణ వేగం పెరిగి, ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త లైన్లు నిర్మితమవుతున్నాయని చెప్పారు. ఎర్రుపాలెం--అమరావతి--నంబూరు రైల్వే లైన్‌కు రూ.2047 కోట్లు మంజూరు కాగా, భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, విజయవాడ--గూడూరు మూడో లైన్, గుంతకల్--గుంటూరు డబ్లింగ్ పనులు వేగంగా పురోగమిస్తున్నాయని మంత్రి తెలిపారు.

# విజయ్ నిర్మాణ్ సంస్థ అధినేత విజయకుమార్‌కు సన్మానం



**విశాఖ కల్చరల్, మార్చి 18, మేజర్‌న్యూస్:** నిన్న, మార్చి 17 మంగళవారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి లో ఉగాది సందర్భంన సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ , భీమునిపట్నం వారి ఆధ్వర్యంలో విజయ నిర్మాణ్ సంస్థ అధినేత డాక్టర్ సూరపనేని విజయ కూమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భారత పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొని సన్మాన గ్రహీత ను ప్రశంసిస్తూ విశాఖపట్నంలో అభినవ శ్రీ కృష్ణ దేవరాయులు గా కీర్తించబడటంలో ఎటువంటి సంశయం లేదని తెలియజేసారు. మన భారత దేశ అద్భుత సంస్కృతి, భిన్న రాష్ట్రాలలో నూతన సంవత్సరాల వేడుకలు, వాటిలో మన యుగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం అని,తెలుగు సంవత్సరాది (ఉగాది) రోజున చేసుకునే సాంప్రదాయ ఆరోగ్యకరమైన పానీయం అని ఇది బెల్లం (తీపి), చింతపండు (పులుపు), వేపపువ్వు (చేదు), మామిడి పిందె (వగరు), కారం/మిరియాలు (కారం), ఉప్పుతో తయారు చేయబడుతుందని జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని, ఆరోగ్యంగా ఉండాలని ఇది సూచిస్తుందని తెలియజేసారు. మన తెలుగులో పూర్వీకులు తిట్ల రూపేన దీవెనలు అందించారని అన్నారు. ఈ సందర్భంలో తనకు విశాఖపట్టణం అంటే ఎంతో అభిమానమంటూ తెన్నేటి విశ్వనాధం లాంటి మహామహులను స్మరించారు. గతంలో తన ఆమెరికా ప్రయాణంలో తమిళనాడు కాంగ్రెస్ మహిళా నాయకురాలతో "పాత చింతకాయ పచ్చడి" ప్రహాశనం గురించి చెబుతూ సభికులను నవ్వించారు. నేడు మన సనాతన ధర్మం ఔన్నత్యం గురించి మాటాడుతూ ఎంతో గొప్పదైన మన సంస్కృతి ని ఈ రోజు వివాదస్పదం చేస్తూన్నారని ఆవేదన చెందారు. నేటి విద్యా విధానం లో మార్పులను ఆహ్వానించారు. ఉగాది ఋతు సందేశాన్ని అందించిన మీగడ రామలింగ స్వామి, డాక్టర్ డి.వి.సూర్యారావు, రాంభట్ల నృసింహ శర్మ, శ్రీమతి మల్లిక, శ్రీమతి పద్మావతి, పేరి రవికూమార్ లను సత్కరించారు. సభాధ్యక్షులుగా విశ్రాంత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గా యల్.వి.సుబ్రహ్మణ్యం మాటాడుతూ సన్మాన గ్రహీత విజయకూమార్ గారు విశాఖ నగరంలో ఎన్నో కళా సంస్థ లను ఆదుకున్నారని, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారని, జాతీయ అంతర్జాతీయ గొప్ప గొప్ప నిర్మాణాలు చేసిన మహా మేధవి అని, ఉన్నత విద్యావేత్త అని పొగిడారు. సభా నిర్వహణ డాక్టర్ పేరాల బాల మురళీ క్రిష్ణ చేయగా, కళాభారతి కార్యవర్గ, వివిధ కళాకారులు, విద్యవేత్తలు,అభిమానులు, ఉత్తమ ఉపాధ్యాయ పప్పు హనుమంతరావు, సుబ్బలక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

# కృష్ణవీర్ అభిషేక్ కు మా ప్రేమా సంస్థ ఉగాది పురస్కార్



**విశాఖఎడ్యుకేషన్ , మార్చి 18, మేజర్‌న్యూస్:** విద్యకు సమగ్ర దృక్పథం అవసరమని, అకాడమిక్ ప్రతిభతో పాటు ఆధ్యాత్మికత మరియు తత్వశాస్త్రం కలిసివస్తేనే సమాజం సమతుల్యంగా మరియు కరుణతో ముందుకు సాగుతుందని ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మా ప్రేమా ఫౌండేషన్ నుండి ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడు తూ తన ప్రధాన ప్రసంగంలో ప్రొఫెసర్ అభిషేక్ ఆధునిక విద్యా వ్యవస్థలు ఎక్కువగా మేధో వికాసంపైనే దృష్టి సారిస్తూ వ్యక్తిగత అంతర్ముఖ అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. నిజమైన విద్య అనేది కేవలం జ్ఞానాన్ని సంపాదించడం కాదు అది మనిషిని రూపాంతరం చెందించే ప్రక్రియ. అకాడమిక్ క్రమశిక్షణను ఆధ్యాత్మిక అవగాహన తత్వ విచారణతో కలిపితే జ్ఞానం, భావోద్వేగ సమతుల్యత బాధ్యతాయుత పౌరత్వం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మికత అనేది మతపరమైన బోధనే కాదని, అది అనుభూతి, ఆత్మపరిశీలన నైతిక బాధ్యత వంటి విలువలను పెంపొందించే సాధనమని ఆయన వివరించారు. తత్వశాస్త్రం మనకు విమర్శనాత్మక ఆలోచన, ప్రశ్నించడం, లోతైన అవగాహన సాధించే సామర్థ్యాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం మా ప్రేమా ఫౌండేషన్ అందించే ఉగాది పురస్కారం విద్య, ఆధ్యాత్మికత మరియు సామాజిక సేవ రంగాల్లో విశిష్ట కృషి చేసిన వ్యక్తులను గౌరవించడానికి ఇవ్వబడుతుంది. ఈ సంవత్సరం ప్రొఫెసర్ కృష్ణవీర్ అభిషేక్ శాంతి అధ్యయనాలు, అంతరశాఖ విద్యా విధానం మరియు విలువల ఆధారిత విద్యను ప్రోత్సహించినందుకు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. మా ప్రేమా ఫౌండేషన్ సభ్యులు ఆయన కృషిని ప్రశంసిస్తూ ప్రొఫెసర్ అభిషేక్ సంప్రదాయం మరియు ఆధునిక ఆలోచనల మధ్య ఒక వంతెనలా నిలుస్తున్నారు. ఆయన సేవలు యువతను కేవలం విజయానికి మాత్రమే కాకుండా అర్థవంతమైన జీవితానికి ప్రేరేపిస్తున్నాయి. అని తెలిపారు. ఈ సందర్భంగా మా ప్రేమా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ తోట ముకుంద్ మరియు ఇతరులు ప్రొఫెసర్ కృష్ణవీర్ అభిషేక్ కు ఉగాది పురస్కార్ అందజేశారు.

# గీతం పాత్‌వే స్కాలర్‌షిప్ పరీక్షకు 7,795 మంది విద్యార్థులు



**విశాఖఎడ్యుకేషన్, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ మరియు సాంఘిక సంక్షేమ విద్యాలయాల నుంచి ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ఉచిత విద్యను అందించడానికి గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గీతం పాత్‌వే స్కాలర్‌షిప్ పరీక్షకు బుధవారం తేది: 7,795 మంది విద్యార్థులు హజరయ్యారని గీతం అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. గిరిజన సంక్షేమ విద్యాలయాల నుంచి 4,527 మంది, సాంఘిక సక్షేమ విద్యాలయాల నుంచి 3,268 మంది విద్యార్థులు గీతం పరీక్ష రాశారని ఆయన పేర్కొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఉచిత విద్యతో పాటు బోజన, వసతి సధుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. దీని కోసం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ. 30 కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని తెలిపారు. 2024 లో కేవలం 18 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ పథకం, 2025 లో 59 మందికి విస్తరించిందని పేర్కొన్నారు. 2026 విద్యాసంత్సరంలో 786 మంది విద్యార్థులకు ఈ పథకం క్రింద ఉచిత విద్యను అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. పాత్‌వే స్కాలర్‌షిప్ పథకంతో పాటు ఇతర కేటగిరిలలో గత 5 సంవత్సరాలలో 10,573 మంది విద్యార్థులకు రూ. 115.97 కోట్ల రూపాయల మేర ప్రతిభ స్కాలర్‌షిప్‌లను గీతం విశ్వవిద్యాలయం అందించిందని అలాగే ప్రతిభ గల క్రీడాకారులకు, రక్షణ దళాలలో పనిచేసే సిబ్బంది పిల్లలకు సహితం స్కాలర్‌షిప్‌లను అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సైగా బస్కీ సెక్రెటరీ



**అరకులోయ, మార్చి 18, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని బస్కీ మారుమూల గ్రామ పంచాయతీలో సెక్రటరీగా పనిచేస్తున్న డి.శివకుమార్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రూప్ టు పరీక్షలు రాసి ఉత్తీర్ణుడైన బస్కీ గ్రామ పంచాయతీ సెక్రటరీను ప్రభుత్వం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన డి.శివ కుమార్ ను అభినందిస్తూ మండల పరిధిలోని13 గ్రామ పంచాయతీలకు చెందిన సెక్రటరీలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. లవరాజు నేతృత్వంలో సన్మాన ప్రక్రియ కొనసాగింది. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన సెక్రటరీకు ఎంపీడీవో ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నం నూకాంబిక సన్నిధిలో చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ నర్సీపట్నంలోని శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్‌లు సాదరంగా ఆహ్వానం పలికారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ప్రణవ్ గోపాల్‌ను అమ్మవారి శేషవస్త్రంతో ఆశీర్వదించారు. దర్శనానంతరం చింతకాయల విజయ్, రాజేష్‌లు వీఎంఆర్‌డీఏ చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్, కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు ఎన్నికైన దిలీప్ రే కు గంటా అభినందన



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన దిలీప్ రే ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. గతంలో మూడు సార్లు కేంద్ర మంత్రిగా సేవలందించిన రే స్వతంత్ర అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. మే ఫెయిర్ గ్రూపు సీఎండీగా కూడా రే వ్యవహరిస్తున్నారు. ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణానికి భీమిలి అన్నవరం సమీపంలో మే ఫెయిర్ కు రాష్ట్ర ప్రభుత్వం భూమి కూడా కేటాయించిన విషయం విదితమే. బుధవారం వీరిద్దరూ భోగాపురం సన్ రే రిసార్ట్స్ లో కలుసుకున్నారు. దిలీప్ రే కు శాలువా కప్పి గంటా సన్మానించగా.. 40వ వివాహ వార్షికోత్సవం జరుపుకున్న గంటాకు రే శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేపు గంజాయి గుడలో ఉచిత పశు వైద్య శిబిరం



**అరకులోయ, మార్చి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన గంజాయిగుడ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి.లక్ష్మి,కార్యదర్శి సమరెడ్డి.జగ్గన్న తెలిపారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ గంజాయిగుడ గ్రామంతో పాటు ఆ పరిసర గ్రామాల పాడి పశువుల సౌకర్యార్థం ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. పశుసంవర్ధకశాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందని వారు చెప్పారు.పాడి పశువులు, ఆవులు,మేకలు,గొర్రెలు, కోళ్లను పరీక్షించి అవసరమైన మందులు,ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు శిబిరంలో ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.ఈ మేరకు ఈ అవకాశాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొయి లక్ష్మి చెప్పారు.

# పోర్ట్ ను సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఫ్యాకల్టీ, కోర్స్ సభ్యులు

**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** 16 మంది సభ్యులతో కూడిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఫ్యాకల్టీ తో పాటు కోర్స్ సభ్యుల బృందం విశాఖపట్నం బుధవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. పోర్ట్ ఉపాధ్యక్షురాలు రోష్ని అపరంజి కొరాటి, ఎన్‌డీసీ బృందానికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్ట్ లో న్న మౌలిక సదుపాయాలు, కార్గో నిర్వహణ సామర్థ్యాలు, ఆధునీకరణ మరియు యంత్రీకరణ, కవర్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర శక్తి వినియోగం, అంతర్గత మరియు పారిశ్రామిక అవసరాల కోసం మలిన జల శుద్ధి కేంద్రం, విశాఖ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ అభివృద్ధి వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ చైర్ పర్సన్...బృందానికి వివరించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ ఇచ్చిన ఆతిథ్యం పట్ల ఎన్డీసీ బృందం పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ మరియు సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ కార్యదర్శి ఎం. శంకర బాబు, విభాగాధిపతులు మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: గంటా





**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ ఆర్టీసీ డిపోలో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు కార్డులు పంపిణీ చేసి, వారితో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ.. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం -2 తదితర అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖను ఐటీ - టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడం ద్వారా వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి శివాజీ, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, వాండ్రసి అప్పలరాజు, లొడగల అప్పారావు, అచ్యుతరావు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, నాగోతి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 21 న పూల మార్కెట్ సందర్శించనున్న గంటా, జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం పూల మార్కెట్ అభివృద్ధి.. ట్రాఫిక్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో కలిసి సందర్శించనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం గంటాను కలిసి, నియోజకవర్గంలో వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈనెల 21 న పూలమార్కెట్ లో పర్యటించి అక్కడ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని గంటా చెప్పారు. రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకోవడానికి ఎక్కడెక్కడ కోల్డ్ స్టోరేజీలు అవసరమనేది పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలియజేశారు. మార్కెట్ కమిటీ స్థలాలు అభివృద్ధి చేసి వాటి ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవడానికి అవసరమైన ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి లక్ష్మీ చైతన్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసిబి) ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ముందస్తు ఉన్నత స్థాయి సదస్సును బుధవారం నిర్వహించారు. నీటి భద్రత, వాతావరణ స్థితిస్థాపకత మరియు స్థిరమైన నిర్వహణ భవిష్యత్తుపై చర్చించడానికి ప్రముఖ శాస్త్రవేత్తలు, పర్యావరణ ఇంజనీర్లు మరియు ఆవిష్కర్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. 21వ శతాబ్దపు బహుముఖ సవాళ్లైన గ్లేసియర్స్ (మంచు పర్యాతాలు) కరిగిపోవడం, మైక్రోప్లాస్టిక్ కాలుష్యం నుండి నీటి సంరక్షణలో లింగ సమానత్వం మరియు ఆటోమేషన్ పాత్ర వరకు వివిధ అంశాలపై వక్తలు ప్రసంగించారు. స్థానిక ఐసిఎఆర్–సిఎమఎఫఆరఐ రీజనల్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జో.కె.కిళక్కుడన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సముద్రాలపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని వివరించారు. మంచు పర్వతాల వేగవంతమైన తరుగుదల మరియు పెరుగుతున్న సముద్ర ఉష్ణోగ్రతలు ప్రపంచ నీటి భద్రతకు, తీరప్రాంత జీవనోపాధికి ప్రత్యక్ష ముప్పు అని ఆయన హెచ్చరించారు. మడ అడవులు సిగ్రాస్ వంటి బ్లూ కార్బన్ సింక్స్ పాత్రను నొక్కి చెబుతూ, సముద్ర జీవవైవిధ్యాన్ని రక్షించడానికి ప్రపంచ దేశాల మధ్య సహకారం అవసరమని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ పర్యావరణ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పట్టణ నీటి భద్రతలోని సాంకేతిక అంశాలను వివరించారు. భౌతిక, రసాయన మరియు జీవ సూచికల యొక్క కఠినమైన పర్యవేక్షణే స్థిరమైన పట్టణ అభివృద్ధికి మూలస్తంభంని ఆయన పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు స్థానిక సంస్థలు నీటి నాణ్యతపై నిరంతర నిఘా ఉంచాలని కోరారు. కేంద్ర భూగర్భ జల వనరుల విభాగం శాస్త్రవేత్త లక్ష్మీ నారాయణ దామోదర మాట్లాడుతూ భగర్భ జలాల ప్రాముఖ్యతను వివరిస్తూ కేవలం నీటిని వెలికితీయడమే కాకుండా శాస్త్రీయ భూగర్భ జల నిర్వహణ వైపు మొగ్గు చూపాలని సూచించారు. నాక్యుమ్ 1.0 మరియు 2.0 అధ్యయనాల ఆధారంగా, ఆంధ్రప్రదేశ్‌లో తగ్గుతున్న భూగర్భ జల మట్టాలను అరికట్టడానికి అక్విఫర్ మ్యాపింగ్ మరియు కృత్రిమ రీచార్జ్ వంటి వ్యూహాలను ఆయన వివరించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ జి.కరుణ రేఖ మాట్లాడుతూ నీరు మరియు లింగ సమానత్వంపై ఆసక్తికరమైన ప్రసంగం చేశారు. నీటి కొరత మహిళలపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని, నీటి నిర్వహణలో మహిళల నేతృత్వంలోని కార్యక్రమాలు పెరగాలని ఆమె కోరారు. ఫ్లోస్టాట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఆనిక్ పంజా మాట్లాడుతూ ఆధునిక నీటి నిర్వహణలో సాంకేతికత మరియు ఆటోమేషన్ పాత్రను ప్రదర్శించారు. రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా నీటి వృధాను ఎలా అరికట్టవచ్చో వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా దధిచి మాట్లాడుతూ సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోందని విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గీతం లైఫ్ సైన్సెస్ విభాగం అధిపతి డాక్టర్ నీరజ్ కుమార్ మిశ్ర, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కె.సురేష్‌కుమార్, డాక్టర్ పి.సరిత, డాక్టర్ ఎమ్.కిరణ్మయి రెడ్డి మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీటి సంరక్షణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.

# ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

### : కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఆర్థికంగా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ఆశించారు. జిల్లా పారిశ్రామిక, సామాజిక రంగాల్లో మరింత పురోగతి సాధించాలని, లిస్వర్ణాంధ్ర ఏ 2047లి లక్ష్య సాధనలో ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించనున్న జిల్లా స్థాయి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో వేడుకలు ఘనంగా జరగనున్నాయని వెల్లడించారు. జిల్లా ప్రజలందరూ ఉగాది వేడుకల్లో పాల్గొని కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించాలని కలెక్టర్ కోరారు.

# ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో అప్రమత్తంగా వ్యవహరించాలి

### అధికారులు, బీఎల్వోలకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచన



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్‌న్యూస్:** ః ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు, బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న అధికారులు, బీఎల్వోలకు గురుజాడ కళాక్షేత్రంలో బుధవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఉదయం నాలుగు నియోజకవర్గాల వారికి, మధ్యాహ్నం మూడు నియోజకవర్గాల వారికి విడివిడిగా శిక్షణ ఇచ్చారు. రెండు సెషన్లలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎటువంటి డూప్లికేట్లు, లోపాలు లేకుండా డేటాను సరిచూడాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో కొనసాగాలని, ప్రతి దశలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు, ఎలక్షన్ సెల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో చరవాణి దొంగలు

### సీసీటీవీ ఆధారాలతో పోలీసులు ఛేదన

**ఆనందపురం, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో తెల్లవారుజామున చోటుచేసుకున్న మొబైల్ లాక్కొట్టిన ఘటనను పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి వారి వద్ద నుండి దొంగిలించిన మొబైల్ ఫోన్లు, నగదు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం వెంకటేశ్వర కాలనీకి చెందిన గుగ్గిలపు గౌరీ శంకర్ రావు (65) ఈ నెల 12వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఆనందపురం జంక్షన్ వద్ద లారీ దిగారు. అనంతరం మచ్చవాణిపాలెం గ్రామంలో ఉన్న తన కుమారుని ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, స్కూటీపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతని వద్దకు చేరుకుని చొక్కా జేబులో ఉన్న సుమారు రూ.10,000 విలువైన రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడు 15వ తేదీ మధ్యాహ్నం ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, క్రైమ్ నెంబర్ 68/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ ఎస్సై ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలన, సాంకేతిక ఆధారాల వినియోగంతో నిందితుల ఆచూకీ కనుగొని బంగారి అభిషేక్ (19), ఉప్పు ఆదర్శ్ (20)తో పాటు ఒక బాల నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు విశాఖపట్నం నగరంలోని త్రీ టౌన్, ద్వారకా, భీమిలి, పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధుల్లో కూడా పలు నేరాలకు పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల వద్ద నుండి దొంగిలించిన మొబైల్ ఫోన్లు, నగదు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి భీమిలి 15వ అదనపు మునిసిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, కోర్టు 15 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసును వేగంగా ఛేదించిన ఆనందపురం పోలీసుల పనితీరును ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.





# వాంబే కాలనీ వేపచెట్టు నూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవం

### ఉత్సవం లో పాల్గొన్న మజ్జి శ్రీను (చిన్ని శ్రీను )



**మధురవాడ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** వాంబే కాలనీ శ్రీశ్రీశ్రీ వేపచెట్టు నూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలువాంబేకాలనీ శ్రీశ్రీశ్రీ వేపచెట్టు నూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడురోజుల ఉత్సవాలలో భాగంగా రెండవరోజు అమావాస్య సందర్భంగా అమ్మవారి ఘటాలను జోల డప్పులతో, గరిడి పాటలతో, కోలాట నృత్యాలతో, సారె ఊరేగింపుతో బాణ సంచా పేలుళ్లతో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఊరేగింపు అనంతరం అగ్నిగుండం నిర్వహించారు. ఈ ఊరేగింపులో విజయనగరం జడ్పీ చైర్మన్, భీమిలి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీను (చిన్ని శ్రీను పాల్గొన్నారు. ఆయన కు శ్రీశ్రీశ్రీ వేపచెట్టు నూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు సాధర స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమశ్రీత్రోచరణ తో ఆశీస్సులు పొందారు. వాంబేకాలనీ పరిసర ప్రాంతాలలో భక్తులు అమ్మవారి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో శ్రీ లక్ష్మీ నరసింహ కోలాటం బృందం గురువు సిరిపురపు సంతోషి ఆధ్వర్యంలో పీఎంపాలెం, నగరంపాలెం, కే నగరం పాలెం, ఉప్పాడ నుండి బృందం సభ్యులు పాల్గొని కోలాట నృత్యం ప్రదర్శించారు. బృందం సభ్యులు చేసిన కోలాట నృత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పండుగ మహోత్సవంలో మాజీ నగరాల కార్పొరేషన్ చైర్మన్, 7వవార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, వైస్సార్సీపీ ఎస్సిసి మెంబెర్, 5వవార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన హనుమంత రావు, 6వవార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన ప్రసాద్, టీడీపీ యువనాయకులు నాగోతి శివాజీ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భీమిలి లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ సీతారాం పర్యటన

**- నిడిగట్టు దళిత రైతులకు అండగా ఉంటామంటున్న ఎస్సీ కమిషన్ - రహదారికి అడ్డుగా నిర్మించిన గేటును తొలగించమని అధికారులకు ఆదేశాలు - నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవు అన్న ఎస్సీ కమిషన్**





**భీమిలి, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** భీమిలి మండలంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ రావడ సీతారాం బుధవారం పర్యటించారు. భీమిలి మండలం నిడిగట్టు రెవిన్యూ గ్రామానికి సంబంధించిన ఐ అప్పన్న,ఐ అప్పన్న, ఐ గురయ్య, ఐ చిన్న గురయ్య, ధనాల సూరి, ఎంపాడ సన్యాసిరావు అను ఆరుగురు రైతులకు సంబంధించిన సర్వేనెంబర్ 4 లో ఉన్నటువంటి 9.65 ఎకరాల భూమికి సంబంధించిన రహదారికి అడ్డుగా గేటు ఏర్పాటు చేసి, వాళ్ల యొక్క భూమికి వెళ్లడానికి మార్గం లేకుండా చేశారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదును స్వీకరించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ బుధవారం ఈ యొక్క ఫిర్యాదును పరిశీలించడానికి నిడిగట్టు గ్రామానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ రావడ సీతారాం వచ్చారు. సీతారాం తో పాటు స్థానిక తహశీల్దార్ రామారావు కూడా హాజరయ్యారు. ఈ ఆరుగురు రైతులు సంబంధించిన భూమిని పరిశీలించిన అనంతరం ఇలా రైతుల యొక్క భూమికి మార్గం లేకుండా ఇలా అక్రమంగా గేటు కట్టడం దారుణమైన విషయమని, స్థానికంగా ఉన్న అధికారులు ఇటువంటి తప్పిదాలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని, వెంటనే రైతుల భూమికి అడ్డుగా ఏర్పాటు చేసిన గేటును తొలగించాలని ఆదేశించారు. ఇటువంటి అన్యాయాలపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో స్థానిక రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ మందుగుండు సామాగ్రి తయారీదారు అరెస్ట్



**పద్మనాభం, మార్చి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని బొత్సపేట గ్రామానికి చెందిన రొంగళి మల్లిబాబు (45) అనే వ్యక్తి ఎటువంటి లైసెన్సు లేకుండా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తూ విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు పద్మనాభం సీఐ శ్రీధర్ ఆదేశాల మేరకు ఎస్సై బి గణేష్ మరియు సిబ్బంది సదురు ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీలించగా అనధికారంగా తయారు చేస్తున్న మందు గుండు సామాగ్రి నీ స్వాధీనం చేసుకోవడం అయిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలియజేశారు. మండలంలో ఎవరైనా అక్రమంగా మందు గుడ్లు సామాగ్రి తయారుచేసిన అమ్మకం చేసిన తగు చర్యలు తీసుకోబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలియజేశారు.

# డిసేబిలిటీ ఆల్ ఇండియా జోనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్-2026

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా



**మధురవాడ, మార్చ్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని, కార్యదర్శి సాన సతీష్ బాబు మరియు అపెక్స్ కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఫిజికల్లి డిసేబిలిటీ ఆల్ ఇండియా జోనల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్--2026ను మార్చ్ 23 నుండి 27 వరకు పీఎంపాలెం వీడిసిఏ బి గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు ఏసీఏ డిసేబిలిటీ క్రికెట్ కమిటీ సభ్యుడు మరియు డీసీసీ ఏపీ కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్‌ను భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులకు రాష్ట్రస్థాయి క్రీడాకారులకు సమానంగా వసతి, భోజనం, స్థానిక రవాణా, డ్రెస్సులు, ట్రోఫీలు తదితర అన్ని సదుపాయాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సమకూర్చడం అభినందనీయమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా ఐదు జోన్లకు చెందిన జట్లు పాల్గొననున్నాయి. సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్ జట్లు తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు ఎడ్లపల్లి సూర్యనారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ కమిటీ కార్యదర్శి వి. నరేష్, సభ్యులు కాలిష్ తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు రూ.2 లక్షల పరిహారం..

**పూర్ణమార్కెట్, మార్చి 18, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసుల్లో గాయపడిన నలుగురు వ్యక్తులకు మొత్తం రూ.2 లక్షల పరిహారం అందజేశారు. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన పొడుగు రవికుమార్, గాజువాక పరిధిలో పిల్ల సత్యనారాయణ పాత్రుడు, నాలుగవ పట్టణ పరిధిలో పొలమరశెట్టి అప్పారావు, కంచరపాలెం పరిధిలో యర్ర శంకర్రావు లకు ఈ పరిహారం అందింది. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు అవసరమైన సహాయం అందిస్తున్నారు. ఇప్పటివరకు హిట్ అండ్ రన్ కేసుల్లో 28 మంది మృతుల కుటుంబాలకు రూ.56 లక్షలు, 118 మంది గాయపడిన వారికి రూ.59 లక్షలు చొప్పున మొత్తం 146 మందికి రూ.1.15 కోట్ల పరిహారం అందజేశారు. పరిహారం కోసం దరఖాస్తు చేయదలచిన వారు విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సహాయక కేంద్రాన్ని లేదా 7995095793 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.




# ఏపీ బార్ కౌన్సిల్‌లో ఐదోసారి విజయం...

**- ఎస్. కృష్ణమోహన్ అరుదైన రికార్డు**
**- అనుభవానికి మరో ముద్ర**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విశాఖకు చెందిన ప్రముఖ న్యాయవాది సిరిపరపు కృష్ణమోహన్ వరుసగా ఐదోసారి సభ్యుడిగా ఎన్నికై అరుదైన రికార్డు సృష్టించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ ఎన్నికల్లో మొత్తం 23 మంది న్యాయవాదులు విజయం సాధించగా, అందులో కృష్ణమోహన్ స్థానం సంపాదించడం విశాఖ న్యాయవాదుల ప్రతిష్ఠను మరింత పెంచింది. విశాఖ బార్ అసోసియేషన్‌కు చెందిన కృష్ణమోహన్ న్యాయవాదిగా విశేష అనుభవం కలిగి ఉండి, న్యాయవాదుల క్రమశిక్షణా సంఘం చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. అదేవిధంగా దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ జనరల్ కౌన్సిల్ సభ్యుడిగా కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో విశాఖ నుంచి ముగ్గురు పురుష న్యాయవాదులు, ఇద్దరు మహిళా న్యాయవాదులు విజయం సాధించడం విశేషం. వరుసగా ఐదోసారి ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన కృష్ణమోహన్‌ను న్యాయవాదులు, వివిధ వర్గాల ప్రజలు అభినందిస్తున్నారు.

# ఏఐ టెక్నాలజీ నూతన అవకాశాలను సృష్టిస్తుంది

**- తగిన నైపుణ్యాలను యువత అందిపుచ్చుకోవాలి**
**- వాస్తవిక సమస్యలకు పరిష్కారాలను చూపండి - స్టార్టప్ లు ఉపాధిని సృష్టించే కేంద్రాలు - సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ పద్మశ్రీ బి.వి.ఆర్ మోహనరెడ్డి**



**విశాఖఎడ్యుకేషన్, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఏఐ నూతన ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని వీటిని అందిపుచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అందింపుచ్చుకోవడం ఎంతో అవసరమని సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ పద్మశ్రీ బి.వి.ఆర్ మోహనరెడ్డి అన్నాడు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఏయూ ఏఐసిటిఈ సైయంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇనిస్టిట్యూట్ ఇండస్ట్రీ ఇన్వెస్టర్స్ కాన్ క్లేవ్ను ఆయన ప్రారంభించి కీలకోపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పులకు ఆకళింపు చేసుకోవడం తదనుగుణంగా మార్పు చెందే ప్రయత్నం ఆలోచన విధానం కలిగి ఉండటం ప్రధానమన్నారు. సమాజ ప్రజల పరిశ్రమల సమస్యలను గుర్తించే ప్రయత్నం యువత చేయాలన్నారు. వాస్తవిక సమస్యలకు ప్రత్యేకమైన పరిష్కరాలు చూపడం వలన నూతన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునన్నారు. బృందంగా పనిచేయడం ఎంతో ప్రధానమని, దీనిని అలవాటు చేసుకోవాలన్నారు. స్టార్టప్ సంస్థలు ఆంకుల సంస్థలు ఉపాధిని సృష్టించే కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. 60 శాతానికిపైగా ఉపాధి అవకాశాలు స్టార్టప్ సంస్థలు అందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ తన అత్యుత్తమ స్థాయిలో ఉందని దీనిని అందిపుచ్చుకుని, సద్వినియోగం చేసుకుంటూ యువత ఆవిష్కర్తలుగా మారాలన్నారు. దేశానికి ఆవిష్కరణలకు చోదకంగా స్టార్టప్లు ఉంటాయన్నారు. ఆవిష్కరణలు చేస్తూ ఉపాధిని కల్పిస్తూ దేశానికి అవసరమైన సంపదను సృష్టించే సంస్థలుగా స్టార్టప్లు నిలుస్తున్నాయన్నారు. స్టార్టప్లు చిన్నవిగా ఉన్నప్పటికీ వాటిలో వినూత్న ఆలోచనలు ఎక్కువగా ఉంటాయన్నారు. అవి వేగంగా మార్పులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోగలవని, నేడు స్టార్టప్ దేశానికి ఇన్నోవేషన్ ఇంజన్లు గా మారుతున్నాయన్నారు. ఆత్మనిర్బర్ భారత్ కేవలం దేశ అభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి సైతం ఉపకరిస్తుందన్నారు. త్వరలో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికా, చైనాల తరువాత స్థానంలో నిలుస్తుందన్నారు. ఆవిష్కరణల మధ్య ఉన్న అగాధాన్ని తగ్గించడం, ఆలోచన నుంచి ఉత్పత్తిగా తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గదర్శకం అందిస్తూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసే వేదికగా విశాఖపట్నం సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ వీసీఐ సీ ఆలోచన దశ నుండి ఉత్పత్తి దశ వరకు ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. ఇన్నోవేషనన్ను అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. విజయానికి సహకారం చాలా ముఖ్యమని పరిశ్రమలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు మరియు మెంటార్లందరూ కలిసి పనిచేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వంద ఏళ్ల పాటు కొనసాగే విశ్వవిద్యాలయాలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మీరు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు కావడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమన్నారు. ఇప్పటివరకు ఈ యూనివర్సిటీ ఎంతో సాధించిందని, అదే సమయంలో రాబోయే వంద ఏళ్లు మనందరికీ, ఈ దేశానికి మరియు ఈ ప్రపంచానికి ఒక గొప్ప భవిష్యత్తును నిర్మించడంలో మరింత ప్రకాశవంతంగా ఉండబోతున్నాయన్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ సైయంట్ సంస్థతో కలిసి త్వరలో ఇన్నోవేషన్ రంగంలో ఎఫ్ఎపి నిర్వహిస్తామన్నారు. వసతులను సద్వినియోగం చేసుకోవడం, నూతన సాంకేతికతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ విద్యార్థి తాను చదువుకుంటున్న, తెలుసుకుంటున్న శాస్త్ర, సాంకేతిక అంశాలపై ప్రశ్నించడం, సందేహాలను నివృత్తి చేసుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు. రూసా నిధులలో భాగంగా ఎపిడిపిల నిర్వహణ, మౌళిక వసతుల కల్పన, స్టార్టప్ల అభివృద్ధి కిప్రత్యేక నిధులు ఉన్నాయని వీటి సహాయంతో స్టార్టప్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఏయూలో నిర్వహిస్తున్న ఆ హట్తో కలసి పనిచేయడానికి 30కి పైగా స్టార్టప్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మూడు విభిన్న వ్యవస్థలను కలుపుతూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమన్నారు. ఏఐసిటిఈ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నో వేషన్ డైరెక్టర్ డాక్టర్ దీపన్ సాహు మాట్లాడుతూ విశాఖపట్నం సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ గత ఆరేడు నెలల కాలంలో చేసిన కార్యక్రమాలు, ప్రగతిని వివరించారు. ఇది ప్రాంతీయ ఇన్నోవేషన్ వ్యవస్థను బలోపేతం చేసి, తద్వారా,జాతీయ ఇన్నోవేషన్ వ్యవస్థను నడిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా నివేదికలను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఐసి అధ్యక్షులు ఆచార్య జి. ఎం.జె రాజు, క్లస్టర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.రమాసుధ, కన్వీనర్ ఆచార్య డి. లలిత భాస్కరి, సైయెంట్ సంస్థ ఉన్నతాధికారి పి.ఎన్.ఎస్.వి నరసింహం సమన్వయంతో నిర్వహించారు. అనంతరం వేదిక వద్ద స్టార్టప్ సంస్థలు, విద్యార్థుల ఆవిష్కరణలు, అభివృద్ధి చేసిన సాంకేతికతలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను అతిథులు తిలకించి యువ ఆవిష్కర్తలను అభినందించారు. అనంతరం రెండు ప్యానల్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమం అనంతరం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ అయన కార్యాలయంలో సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ పద్మ శ్రీ బి.వి. ఆర్ మోహనరెడ్డి ని సత్కరించి ఆంధ్ర విశ్వవిద్యాలయం జ్ఞాపికను అందించారు.

# కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిండా ముంచేసింది



**పద్మనాభం, మార్చి 18, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కోరాడ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పరిరక్షణ యాత్ర లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి భారీ బహిరంగసభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి విబిజి రాంజీ పథకానికి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని మభ్య పెట్టేందుకు 125 రోజులు పని కల్పన అని భావనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత సగటు 52 రోజులు మించి పని ఇవ్వలేకపోయిందని వంద రోజులు పని కల్పించలేని వారు 125 రోజులు పని కల్పిస్తారని నమ్మటానికి జనాలు ఏమి గొర్రెల కాదని ఆమె అన్నారు. రాష్ట్రంపై భారం పడే ఈ పథకానికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం అన్యాయమని ఆమె అన్నారు. బిజెపి చేస్తున్న తప్పుని నిలదీయడానికి జగన్ కు దమ్ము లేదని ఆమె అన్నారు. అసలు బిజెపి అంటేనే అర్థం బాబు జగన్ పవన్ అని, గతంలో ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఏమి కావాలో అడిగి తెలుసుకుని సకాలంలో పథకాలన్నీ ఇచ్చాడని ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్ రుణమాఫీ ఉచిత కరెంట్ ఇలా చెప్పుకుంటే పోతే చాలానే ఉన్నాయని ఆమె అన్నారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న 2006 ఫిబ్రవరి 2న మన్రేగా పథకానికి శ్రీకారం చుట్టారు ఈ పథకాన్ని సోనియా గాంధీ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదగా అనంతపురం జిల్లాలో ప్రారంభించారని కాంగ్రెస్ హయాంలో ఈ ఉపాధి హామీ పథకం చాలా బాగా నడిచిందని ఉపాధి హామీ పథకం అంటే ప్రజలకు ఉపాధి దొరుకుతుందని ఒక పండగ వాతావరణం ఉండేదని చేసిన పనికి వేతనాల ను బ్యాంకులో వేయించి న ఘనత వైయస్సార్ ది అని ఇది ఒక రాష్ట్రంలో ప్రారంభమై దేశమంతటా వ్యాపించి ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న పథకమని, అలాంటి ఈ పథకాన్ని బిజెపి నీరుగారుస్తుందని ఆమె అన్నారు. ఇలాంటి పథకానికి బాబు జగన్ పవన్ మద్దతు ఇవ్వటానికి సిగ్గుండాలి అని అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని పునరుద్ధించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా అందరూ కలిసికట్టుగా పోరాటం చేసి సామాన్యుడికి న్యాయం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు హాసిని వర్మ, విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్ కుమార్, భీమిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సవరవల్లి రామకృష్ణ, పద్మనాభం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి వి సత్యనారాయణ ( కోరాడ దేముడు ), కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో జనం పాల్గొన్నారు.

# 22న అంతర్జాతీయ విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్ ఫీస్ట్ ఫెస్ట్ ప్రపంచ రుచులు ఒకే విశ్వవిద్యాలయం కార్యక్రమం పోస్టర్ను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ విడుదల చేశారు. ఈ నెల 22వ తేదీన సాయంత్రం 5 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఏయూలో చదువుతున్న విదేశీ విద్యార్థులు తమ దేశ సాంప్రదాయ వంటకాలను తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో సెంచురియన్ యూనివర్సిటీ ఛాన్సలర్, ఏయూ మాజీ వీసీఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, అతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, డీన్లు ఆచార్య ఎన్. విజయ్ మోహన్, ఎన్.ఎం యుగంధర్, బి.వి.వి శైలజ, విజయ శాంతి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

**- ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌లలో తనిఖీలు**
**- కోరియర్ ఆఫీసులపై ప్రత్యేక దృష్టి**
**- పోలీస్ కమిషనర్ ఆదేశాలతో చర్యలు**





**ఆశీల మెట్ట, మార్చి 18, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు విశాఖ నగర పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలోని కీలక ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. 3 ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, కోరియర్ ఆఫీసులు సహా పలు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టి, రవాణా మార్గాలపై నిఘా పెట్టారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు ఈ తనిఖీలు కీలకంగా మారనున్నాయని పోలీసులు తెలిపారు. నగరంలో మాదక ద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.